# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక

సంచిక : 338 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఆదివారం | 26-1 -2025 | వెల : .రూ. 5.00



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు
- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.





## నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

గ్రామసభల్లో వచ్చిన దరఖాస్తుల ఆధారంగా లబ్దిదారుల ఎంపిక

- అర్హుల్లో ఒక్కరికి అన్యాయం జరగొద్దు..అనర్హులకు చోటు దక్కొద్దు
- పథకాల అమలుపై అధికారులు, మంత్రులతో సిఎం రేవంత్ సమీక్ష
- గ్రామానికో అధికారి చొప్పున పథకాల అమలుకు ఆదేశాలు

హైదరాబాద్,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): గతంలో హామీ ఇచ్చిన విధంగా ఆదివారం నుంచి నాలుగు కొత్త పథకాలు ప్రారంభిస్తామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ పథకాలను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ -మిగతా 2 లో



## లక్ష్యం దిశగా దేశం పయనం

- ఈ గణతంత్రం మనకు ప్రత్యేకం
- విముక్తి ప్రదాతలను స్మరించుకునే సమయం
- జాతికిచ్చిన సందేశంలో రాష్ట్రపతి ముర్ము

న్యూఢిల్లీ,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): ఈ గణతంత్ర దినోత్సవం మనకు మరింత ప్రత్యేకమైందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు అవుతోంది. దేశం మొత్తం గర్వించదగిన సందర్భం ఇది. మన లక్ష్యాల దిశగా నిజమైన ప్రయాణం సాగుతోందని ఆమె అన్నారు. గణతంత్ర దినోత్సవం -మిగతా 2 లో



## నేటి నుంచి రైతు భరోసా

- అసలుసిసలు రైతులకే పథకం
- ఆశగా చూస్తున్న జిల్లా రైతాంగం

నిజామాబాద్, కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ప్రకటించిన రైతుభరోసా పథకం సాయం కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. నేటినుంచి పథకం మలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. రైతు భరోసాలో భాగంగా ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తర్వాత మాట మార్చి -మిగతా 2 లో

## ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం



- రక్షణ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలుకోసం యత్నం
- భారత్ , ఇండోనేసియా మధ్య పలు ఒప్పందాలు

న్యూఢిల్లీ,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్ , ఇండోనేసియా నిర్ణయించాయి. ముఖ్యంగా రక్షణ ఉత్పత్తుల తయారీ, వాణిజ్య రంగాల్లో పరస్పరం మేలు జరిగేలా ముందుకు వెళ్లేందుకు అంగీకరించాయి. -మిగతా 2 లో

## మోడీ ఫోటో పెట్టాల్సిందే

ఇళ్లకు ఇందిరమ్మ పేరు పెడితే ఊరుకునేది లేదు

- రేషన్ కార్డులపైనా ప్రధాని ఫోటో ఉండాల్సిందే
- లేకుంటే ఉచిత రేషన్ పంపిణీని ఆపేస్తాం
- కేంద్రమంత్రి బండి సంజయ్ హెచ్చరిక

కరీంనగర్,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరుతో కేంద్రం మంజూరు చేసిన ఇళ్లకు 'ఇందిరమ్మ' పేరు పెడతానంటే ఒక్క ఇల్లు కూడా మంజూరు చేసే ప్రసక్తే లేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ తేల్చి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామన్నారు. కాంగ్రెస్ ఫొటోలు పెడితే రేషన్ -మిగతా 2 లో





## రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

- ఎంతమంది మరణించినా ఇంత నిర్లక్ష్యమా
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

హైదరాబాద్,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): రాష్ట్రంలో అన్నదాతల ఆత్మహత్యలు కొనసాగుతూనే ఉన్నాయి. శనివారం ఉదయం ఆదిలాబాద్ జిల్లాలోని బజార్‌హత్నూర్ మండలం వర్తమన్నూర్‌కు చెందిన మామిళ్ల నర్సయ్య పొలంలో ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై మాజీ మంత్రి, సిద్దిపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పందించారు. రైతు మామిళ్ళ -మిగతా 2 లో




## కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి

నివాళి అర్పించిన కేసీఆర్ తదితరులు

హైదరాబాద్, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు సోదరి చీటి సకలమ్మ (82) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆమె శుక్రవారం రాత్రి తుదిశ్వాస విడిచారు. శనివారం -మిగతా 2 లో

## సనాతన ధర్మం ఓ మహా వటవృక్షం



- దానిని చిన్నచిన్న పొదలతో పోల్చలేం
- యూపి సీఎం యోగి ఆదిత్యనాథ్

ప్రయాగ్‌రాజ్, సనాతన ధర్మాన్ని వటవృక్షంగా ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అభివర్ణించారు. ఇతర పొదలతో దానిని పోల్చరాదని అన్నారు. ప్రయాగ్‌రాజ్ మహాకుంభ్‌లో విశ్వ హిందూ పరిషత్ ఏర్పాటు చేసిన సంత్ సమ్మేళన్‌లో ఆయన మాట్లాడుతూ, తీర్మానాలు -మిగతా 2 లో

## నిగ నీడలో దేశ రాజధాని



- కట్టుదిట్టంగా పరేడ్ పరిసరాలు
- 15000 మంది పోలీసుల మోహరింపు.. 70 కంపెనీల పారామిలటరీ బలగాలు

న్యూఢిల్లీ,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా దేశ రాజధాని నిఘా నీడలో ఉన్నది. దేశ రాజధాని రిపబ్లిక్‌డే వేడుకలకు ముస్తాబవుతున్న తరుణంలో ఎలాంటి భద్రతా లోపాలూ తలెత్తకుండా ఉండేందుకు 70 కంపెనీలకు పైగా పారామిలటరీ బలగాలు, 15,000 మందికి -మిగతా 2 లో

# నేటి నుంచే ఆ నాలుగు పథకాలకు శ్రీకారం

(మొదటి తరువాయి)

కంట్రోల్ సెంటర్‌లో మంత్రులు, అధికారులతో ఆయన పథకాల అమలుపై సమీక్ష నిర్వహించారు. సంక్షేమ పథకాల అమలుపై చర్చించారు. గ్రామాల్లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిజమైన లబ్ధిదారుల్లో ఏ ఒక్కరికీ అన్యాయం జరగవద్దని సూచించారు. అనర్హులకు లబ్ది చేకూరిస్తే ఆయా అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు నాలుగు పథకాలను తెలంగాణ సర్కార్ లాంఛనంగా ప్రారంభించనుంది. హైదరాబాద్ మినహా రాష్ట్రంలోని అన్ని మండలాల్లో మండలానికో గ్రామాన్ని ఎంపిక చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. నాలుగు పథకాలకు ఒక్కో పథకానికి ఒక్కో అధికారి చొప్పున గ్రామానికి నలుగురు మండలస్థాయి అధికారులను నియమించాలని తెలిపింది. ఫిబ్రవరి మొదటివారం నుంచి మార్చి 31లోగా రాష్ట్రంలోని మిగతా గ్రామాల్లో లబ్ధిదారులకు పథకాలు అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలని పేర్కొంది. మార్చి 31 లోపు నాలుగు పథకాలు వంద శాతం అమలు జరిగేలా చూడాలి.. నిజమైన లబ్ధిదారులకు ఒక్కరికి కూడా అన్యాయం జరగొద్దు.. అనర్హులకు లబ్ది చేకూరిస్తే అధికారులపై చర్యలు తప్పవని సర్కార్ హెచ్చరించింది. సంక్షేమ పథకాల కోసం లక్షలాది దరఖాస్తులు వచ్చాయని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. లబ్ధిదారుల వెరిఫికేషన్ కోసం గ్రామసభలు నిర్వహించామని, ఇచ్చిన హామీ మేరకు రేపటి నుంచి పథకాల ప్రారంభిస్తామన్నారు. మంత్రులు తుమ్మల నాగేశ్వర్ రావు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. పవిత్రమైన గణతంత్ర దినోత్సవం రోజున ఇచ్చిన మాట ప్రకారం నాలుగు పథకాలు ప్రారంభిస్తున్నామన్నారు. మండలానికి ఒక గ్రామం యూనిట్‌గా తీసుకొని నాలుగు పథకాలు అమలు చేస్తున్నామని భట్టి విక్రమార్క తెలిపారు. అర్హత కలిగిన ప్రతి వ్యక్తికి పథకాలు అందిస్తామని, మార్చి వరకు పక్రియ పూర్తి చేస్తామని భట్టి స్పష్టం చేశారు. పథకాల్లో ఎలాంటి సీలింగ్ లేదని, అర్హులందరికీ అందిస్తామన్నారు. ఇండ్లు, రేషన్ కార్డుల కోసం ఎక్కువ దరఖాస్తులు వచ్చాయన్నారు. వ్యవసాయం చేసే ప్రతీ ఒక్కరికి రైతు భరోసా ఇస్తామని భట్టి వివరించారు. నాలుగు కొత్త పథకాలు ప్రారంభించబోతున్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. లబ్దిదారుల ఎంపిక కోసం గ్రామ సభలు నిర్వహించామని చెప్పారు. గ్రామాల్లో పథకాల కోసం లక్షల అప్లికేషన్లు వచ్చాయన్నారు. నవరి 26 నుంచి ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభిస్తామని చెప్పారు. వ్యవయసాయ యోగ్యమైన భూములకు రైతు భరోసా ఇస్తామన్నారు. రేషన్ కార్డుల విషయంలో ఎవరూ ఆందోళన చెందొద్దని చెప్పారు మంత్రి ఉత్తమ్. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇస్తామని తెలిపారు. ఒక్కో వ్యక్తికి 6 కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తామన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్రంలో రేపు నాలుగు సంక్షేమ పథకాలు మండలంలోని ఒక గ్రామంలో మధ్యాహ్నం 1 గంటలకు లాంఛనంగా ప్రారంభిస్తామని తెలిపారు. రేషన్ కార్డులు, ఇండ్లు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా ఇస్తామని అన్నారు. రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ.. గతంలో దరఖాస్తు ఇచ్చినా, సర్వేలో వివరాలు ఇచ్చినా ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకోక పోయినా ఇప్పుడు ప్రజాపాలన కేంద్రాల్లో ఇవ్వండని అన్నారు. బీపీఎల్ కుటుంబాలందరికి రేషన్ కార్డులు ఇవ్వాలని క్యాబినెట్ నిర్ణయించిందని పేర్కొన్నారు.

# లక్ష్యం దిశగా దేశం పయనం

(మొదటి తరువాయి)

సందర్భంగా జాతిని ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రసంగించారు. 'అంతర్జాతీయంగా నాయకత్వం వహించేలా భారత్ ఎదిగింది. భరతమాత విముక్తి కోసం త్యాగాలు చేసిన వారిని స్మరించుకోవాల్సిన తరుణమిదని అన్నారు.. ఈ ఏడాది బిర్సా ముండా 150వ జయంతిని జరుపుకొన్నాం. వెలుగులోకి రాని మరికొందరు ధైర్యవంతులను స్మరించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలు మార్చుకున్నాం. ఈ ఏడాది కొత్త చట్టాలు రూపొందించి అమల్లోకి తెచ్చాం' అని రాష్ట్రపతి తెలిపారు. ఎన్నో ఏళ్ల పోరాటం తర్వాత 1947 ఆగస్టు 14వ తేదీ అర్ధరాత్రి మనకు స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ, 1950 జనవరి 26న భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం వచ్చింది. మనం ఈరోజు స్వేచ్ఛగా బతుకుతున్నా మంటే స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల చలవే. అయితే ఈ విషయం గురించి చాలా మందికి

తెలియకపోవడం విచారకరం. అలాగే 1950 జనవరి 26 నుంచి రాజ్యాంగం అమల్లోకి వచ్చింది... కాబట్టి ప్రతి ఏటా ఇదే రోజున రిపబ్లిక్ డే జరుపుకుంటున్నామని భావిస్తారు. ఇందులో కాస్త నిజం లేకపోలేదు. అయితే దీని వెనుక బలమైన కారణం ఉంది. వాస్తవానికి భారత రాజ్యాంగాన్ని 1949 నవంబరు 26నే ఆమోదించారు. దీనిని అమలు చేసే తేదీకి ఒక ప్రాముఖ్యత ఉండాలనే ఉద్దేశంతో రెండు నెలలు వేచి ఉన్నారు. లాహోర్ వేదికగా 1930 జనవరి 26న కాంగ్రెస్ పార్టీ జాతీయ సమావేశంలో తొలిసారిగా సంపూర్ణ స్వరాజ్యం తీర్మానం చేశారు. నెహ్రూ సారథ్యంలో రావీ నది ఒడ్డున త్రివర్ణ పతాకం ఎగురవేసి భారతీయుల స్వాతంత్ర సంకల్పాన్ని బ్రిటిషర్లకు గట్టిగా వినిపించారు. అప్పటి దాకా కేవలం రాజకీయ, ఆధ్యాత్మిక స్వాతంత్రం వస్తే చాలు, సంపూర్ణ అధికారం బ్రిటిష్ వారి చేతుల్లోనే ఉండి, దేశం సామంత రాజ్యంగా మిగిలిపోయినా ఫర్వాలేదనుకునేలా ఉన్న రాజకీయ నేతల వైఖరిని జలియన్‌వాలాబాగ్ ఉదంతం ఒక్కసారిగా కళ్లు తెరిపించింది. ఆ÷ూడు సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ లాంటి నేతలు కాంగ్రెస్ పార్టీలో వేడి పుట్టించి పూర్ణ స్వరాజ్య తీర్మానం ప్రకటన చేయించడంలో సఫలమయ్యారు. ఆ రోజునే స్వాతంత్ర దినోత్సవంగా పరిగణించాల్సిందని కాంగ్రెస్ పార్టీ కూడా దేశ ప్రజలకు పిలుపు ఇచ్చింది. జనవరి 26, 1950 నుంచి బ్రిటీష్ కాలం నాటి భారత ప్రభుత్వ చట్టం -1935 రద్దయ్యింది. భారతదేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. దేశానికి రాజ్యాంగం ఉండాలని భావించిన నాటి దార్శినికులు, మేధావులు రాజ్యాంగ పరిషత్‌ను ఏర్పాటు చేశారు. దీనికి అధ్యక్షుడిగా డాక్టర్ బాబూ రాజేంద్రప్రసాద్‌ను ఎన్నుకోగా, రాజ్యాంగ రచనా ముసాయిదా కమిటీ ఛైర్మన్‌గా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ను నియమించారు. ÷ూజ్యాంగ రచనకు ఎంతోమంది మేధావులు వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, అధ్యయనం చేసి ప్రజాస్వామ్య విధానంలో రూపొందించారు. అనేక సవరణల అనంతరం, 1949 నవంబర్ 26న దీనిని రాజ్యాంగ పరిషత్ ఆమోదించింది.

# మోడీ ఫోటో పెట్టాల్సిందే

(మొదటి తరువాయి)

కార్డులు ఇవ్వబోమన్నారు. తామే ముద్రించి ప్రజలకు రేషన్ కార్డులు ఇస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మాజీ సీఎం కేసీఆర్ మీద ఆయన విమర్శలు గుప్పించారు. కొత్త రేషన్ కార్డులపై సీఎం రేవంత్ రెడ్డితో పాటు ప్రధాని మోదీ ఫొటో ముద్రించాల్సిందేనని అన్నారు. రేషన్ కార్డులపై ప్రధాని ఫొటో పెట్టకపోతే ఉచిత బియ్యం ఎందుకివ్వాలని ప్రశ్నించారు. ప్రధాని ఫొటో పెట్టకపోతే పేదలకు కేంద్రమే నేరుగా ఉచిత బియ్యం అందించే అంశంపై ఆలోచన చేస్తామన్నారు. కరీంనగర్ మేయర్ సునీల్ రావు భాజపాలో చేరిన అనంతరం బండి సంజయ్ మాట్లాడారు. 'ఎప్పుడు ఎన్నికలు జరిగినా కరీంనగర్ కార్పొరేషన్ భాజపానని అన్నారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చినా గత పదేళ్లలో ఏనాడూ భారాస నేతలు నన్ను పిలవలేదు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నేను నిధులు తీసుకొస్తే.. వాళ్లు పనులు ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్టు నిధులను దారిమళ్లిస్తే.. కొట్లాడి మరీ అడ్డుకున్నానని అన్నారు. కరీంనగర్ కోసం ఎంత కష్టపడినప్పటికీ నన్ను ఏనాడూ ప్రభుత్వ కార్యక్రమాలకు పిలవకుండా దూరంపెట్టారు. మోదీ ప్రభుత్వం అందించిన నిధులతోనే కరీంనగర్‌లో అభివృద్ధి జరిగిందని ప్రజలకు అర్థమైంది. భారాస పాలనలో అవినీతి, అక్రమాలకు అంతులేకుండా పోయింది. మాజీ సీఎం కేసీఆర్ అడుగుజాడల్లోనే కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నడుస్తున్నారు' అని బండి సంజయ్ దుయ్యబట్టారు. రేవంత్‌కు గురువు కేసీఆరేనని బండి సంజయ్ అన్నారు. 'రేవంత్‌కు కేసీఆరే గురువు. కేసీఆర్ ఏం చేశారో.. రేవంత్ అదే చేస్తున్నారు. రేవంత్ పనిలో కొత్తదనం ఏమీ లేదు. ఫోన్ ట్యాపింగ్ కేసు ఏమైంది? కాళేశ్వరం అవినీతి ఎక్కడకు పోయింది? కేసీఆర్‌ను జైల్లో ఎందుకు వేయడం లేదు? రేపే అరెస్ట్ అని ఇంకా ఎన్ని రోజులు అంటారు? ఫార్ములా కారు రేసు కేసులో కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదు? గ్రీన్ కో కంపెనీ నుంచి కాంగ్రెస్‌కు డబ్బులు ముట్టాయ్. దావోస్‌కు రెండుసార్లు పోయినా.. పెట్టుబడులపై స్పష్టత లేదు. శ్వేత పత్రం విడుదల చేయాలి' అని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## నిగ నీడలో దేశ రాజధాని

(మొదటి తరువాయి)

పైగా పోలీసులను మోహరించడంతో పాటు విస్తృత భద్రతా చర్యలు చేపట్టారు. సెక్యూరిటీ సిబ్బంది ఎక్కువగా ఉండటంతో పాటు డ్రోన్లు, సీసీటీవీ నిఘా, సైబర్ స్పెషలిస్టులతో నగర పర్యవేక్షణ ఉంటుంది. వేడుకలను సజావుగా నిర్వహించేందుకు ఆరు లేయర్ల తనిఖీలు, ఫ్రిస్కింగ్‌లతో బహుళస్థాయి భద్రతా ఏర్పాట్లు ఉంటాయి. ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్ (ఎఫ్ఆర్ఎస్)తో సహా వేలాది సీసీటీవీ కెమెరాలు, ప్రాంతాలను పర్యవేక్షించడానికి మొబైల్ ఎఫ్ఆర్ఎస్-అనుకూల వాహనాలను న్యూఢిల్లీలో ఏర్పాటు చేశారు. ఈ కెమెరాలు అనుమానాస్పద వ్యక్తులను వెంటనే గుర్తించడం కోసం క్రిమినల్ డేటాబేస్‌కు లింక్ చేయబడతాయి. పోలీసు బృందాలు పలు ఏజెన్సీలతో మాక్ డ్రిల్‌లు నిర్వహిస్తున్నాయి. అన్ని జిల్లాల డీసీపీలకు సమాచారమందించామనీ, ఎలాంటి అనుమానాస్పద కార్యకలాపాలు జరిగినా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. "మేము ఇప్పటికే బహుళ లేయర్డ్ భద్రతా ఏర్పాట్లను చేశాం. మా వద్ద ఆరు పొరల తనిఖీ, ఫ్రిస్కింగ్ ఏర్పాట్లు ఉన్నాయి. ఇది కాకుండా, మేము బహుళ లేయర్డ్ బారికేడింగ్ ఏర్పాటు చేశాం. న్యూఢిల్లీ జిల్లాలో ఫేషియల్ రికగ్నైషన్ సిస్టమ్స్‌తో సహా వేల సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేశాం" అని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. న్యూఢిల్లీ, ఉత్తర, మధ్య జిల్లాల్లో దాదాపు 4,000 రూఫ్‌టాప్ సెక్యూరిటీ పాయింట్లను గుర్తించారు. పరేడ్‌కు హాజరైనవారికి భద్రతా స్టిక్కర్‌లను అందిస్తారు.

## రైతుల ఆత్మహత్యలపై స్పందనేదీ

(మొదటి తరువాయి)

నర్సయ్య అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర విచారకరం అని హరీశ్‌రావు పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే గడిచిన వారం రోజుల్లో నలుగురు రైతులు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత బాధాకరం. రైతుల మరణ మృదంగం జరుగుతుంటే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏం చేస్తున్నట్లు కాంగ్రెస్ పాలనలో రైతన్నకు భరోసా లేక మనోధైర్యం కోల్పోతున్నడు. అందరికి అన్నం పెట్టే అన్నదాతకు సున్నం పెడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. నమ్మి ఓటేసిన పాపానికి నట్టేట ముంచి, నమ్మక ద్రోహం చేస్తున్నది. రుణమాఫీ పూర్తి చేసినట్లు రంకెలేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. అప్పులు తీర్చలేక బలవన్మరణాలకు పాల్పడుతున్న రైతులకు ఏమని సమాధానం చెబుతారు అని హరీశ్‌రావు నిలదీశారు. రైతుల ఆత్మహత్యలకు కాంగ్రెస్ ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఆ రైతు కుటుంబాలకు రూ.10 లక్షల చొప్పున ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం. ఆత్మహత్యలు పరిష్కారం కావు, బతికుండి కొట్లాడుదాం. అధైర్య పడొద్దు, బీఆర్ఎస్ పార్టీ మీకు అండగా ఉంటుందని పిలుపునిస్తున్నా అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

## ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం

(మొదటి తరువాయి)

ఈ మేరకు ఇండోనేసియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో, ప్రధాని మోదీ మధ్య జరిగిన సమావేశంలో ఒప్పందం కుదిరింది. సుబియాంతో మూడు రోజుల భారత్ పర్యటనకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆదివారం దిల్లీలోని కర్తవ్య పథ్‌లో జరగనున్న రిపబ్లిక్ డే వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. శనివారం సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు మీడియాతో మాట్లాడారు. భారత్‌కు ఇండోనేసియా కీలక భాగస్వామి అని మోదీ వ్యాఖ్యానించారు. 10 సభ్యదేశాలు కలిగిన ఆసియాన్‌తో పాటు ఇండో పసిఫిక్ కూటమిలో ఇండోనేసియాకు భారత్ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. అంతర్జాతీయ చట్టాలకు అనుగుణంగా సంబంధాలను నెరపేందుకు ఇరుదేశాలు అంగీకరించినట్లు తెలిపారు. ద్వైపాక్షిక విధానాలకు సంబంధించి వివిధ అంశాలపై చర్చించినట్లు మోదీ వెల్లడించారు. రక్షణ ఉత్పత్తుల తయారీ రంగంలో భారత్, ఇండోనేసియా కలిసి పని చేయబోతున్నట్లు చెప్పారు. ఇండో పసిఫిక్ ప్రాంతంలో చైనానౌకల సంచారం పెరుగుతున్న నేపథ్యంలో సముద్ర రక్షణను బలోపేతం చేసే దిశగా ఇరు దేశాల మధ్య కీలక ఒప్పందం జరిగింది. కృత్రిమమేధ, ఇంటర్నెట్, డిజిటల్ మౌలిక సదుపాయాల కల్పనపై ఇరుదేశాలు పరస్పర సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. ద్వైపాక్షిక సంబంధాలను మెరుగుపర్చుకునేందుకు ఇండోనేసియా కూడా సిద్ధంగా ఉందని ఆ దేశ అధ్యక్షుడు సుబియాంతో అన్నారు. ఫిన్‌టెక్, ఏఐ, ఐవోటీ, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ వంటి రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు.

## నేటి నుంచి రైతు భరోసా

(మొదటి తరువాయి)

ఎకరాకు రూ.12 వేలు ఇస్తామని ప్రకటించింది. రైతులకు పెట్టుబడి సాయాన్ని ఈ నెల 26 నుంచి అందజేస్తామని ప్రకటించిన ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు గ్రామాల్లో పర్యటించి సభల ద్వారా వివరాలు సేకరించారు. ఈనెల 20 వరకు భూముల గుర్తింపు పక్రియ నిర్వహించగా, 21 నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు ఏర్పాటు చేసి అనర్హుల జాబితాను ప్రదర్శించారు. భూ భారతి పోర్టల్‌లో నమోదై ఉన్న వ్యవసాయ యోగ్యమైన భూములకు ఎకరాకు ఏడాదికి రూ.12 వేలు అందించనున్నారు. ఇండ్లు, కాలనీలుగా మారిన భూములు, లే అవుట్లు, రోడ్లుగా మారిన భూములు, పరిశ్రమలు, గోదాములు, మైనింగ్‌కు ఉపయోగించేవి, రాళ్లు, రప్పలు, గుట్టలతో నిండి సాగుకు అనుగుణంగా లేని భూములకు రైతు భరోసా వర్తించదు. వ్యవసాయానికి యోగ్యంగా లేని భూములను గుర్తించడానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. గ్రామాలవారీగా భూముల గుర్తింపు పక్రియ చేపట్టారు. ప్రతి గ్రామ పట్టాదారు పాసు పుస్తకాల జాబిజాతో పాటు విలేజ్, గూగుల్ మ్యాప్ సహాయంతో గ్రామాల్లో పర్యటించి భూములను పరిశీలించారు. అనంతరం మండల తహసీల్దార్, వ్యవసాయశాఖ అధికారులు గ్రామాల్లోని సర్వే నంబర్లను పరిశీలించి సాగులో లేని భూములను నిర్ధారించారు.

## కేసీఆర్ సోదరి సకలమ్మ మృతి

(మొదటి తరువాయి)

ఉదయం మునిరాబాద్‌లోని ఆమె నివాసానికి చేరుకున్న కేసీఆర్.. సోదరి పార్థివదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు, బంధువులను ఓదార్చారు. కెసిఆర్‌తో పాటు కెటిఆర్, హరీష్ రావు తదితరులుకూడా నివాళి అర్పించారు. సకలమ్మ అంతిమయాత్ర కొనసాగుతున్నది. పూడూరులోని స్మశానవాటికలో ఆమె అంత్యక్రియలు జరిగాయి. అంతిమయాత్రలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్యే హరీశ్ రావు, ఇతర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు సకలమ్మ 5వ సోదరి. ఆమె స్వగ్రామం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం పెదిర. భర్త హన్మంతరావు కొన్నేండ్ల క్రితమే మృతిచెందారు. వారికి ముగ్గురు కుమారులు ఉన్నారు.

## సనాతన ధర్మం ఓ మహా వటవృక్షం

(మొదటి తరువాయి)

కార్యరూపంలోకి రావాలంటే ఓర్పు అవసరమని, ఓర్పులేకుంటే ఏమీ సాధించలేమని అన్నారు. 'సనాతన్' అనేది ఒక పెద్ద వటవృక్షమని, చిన్నచిన్న పొదలతో దానితో పాల్చరాదని సూచించారు. మహాకుంభమేళాలో అతిపెద్ద సంత్ సమ్మేళన్ నిర్వహించిన వీహెచ్‌పీ కృషిని యోగి ఆదిత్యనాథ్ అభినందించారు. 'మహాకుంభ్ నగర్‌లో భారతదేశ సనాతన సంప్రదాయాన్ని యావత్ ప్రపంచం వీక్షించింది. ఇంతపెద్ద ఈవెంట్‌ను అత్యంత వైభవోపేతంగా నిర్వహించిన వీహెచ్‌కి, నిర్వాహకులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. అయోధ్యలో రాముల వారి ప్రతిష్ట కోసం 500 ఏళ్ల వేచిచూశాం. ఎట్టకేలకు అయోధ్యకు రాముడు తిరిగివచ్చిన విషయాన్ని మనమంతా గుర్తుంచుకోవాలి' అని అన్నారు. విశ్వసనీయత, అధునికత మేళవించిన మహాకుంభ్‌ను ఇప్పుడు మనమంతా చూస్తున్నామని ఆదిత్యనాథ్ అన్నారు. ' సనాతన ధర్మాన్ని ఆచరించే ప్రతి ఒక్కరూ గత ఏడాది 500 ఏళ్ల నిరీక్షణకు తెరపడి, అయోధ్యలో భవ్యరామాలయ నిర్మాణం జరగడం చూశారు. యావత్ ప్రపంచం వీక్షించింది. 2016లో 2 లక్షల 36 వేల మంది భక్తులు అయోధ్యను సందర్శించే 2024లో ఆ సంఖ్య 10 నుంచి 12 కోట్లకు చేరుకుంది' అని తెలిపారు. గత పది రోజుల్లో 10 కోట్ల మంది భక్తులు మహాకుంభ్‌లో పవిత్ర స్నానాలు ఆచరించారని, రాబోయే 35 రోజుల్లో ఈ సంఖ్య 45 కోట్లకు చేరుతుందని అంచనా వేస్తున్నామని యోగి ఆదిత్యనాథ్ తెలిపారు. మహాకుంభ్ ఆధ్యాత్మిక కార్యక్రమం ఐక్యతా సందేశాన్ని చాటుతోందని, ప్రపంచంలోని నలుమూలల ప్రజలను మహాకుంభ్‌కు ఆహ్వానించామని చెప్పారు. ఇక్కడ అన్నపానాదులు, బసకు ఎలాంటి కొరతా లేదని చెప్పారు. సామరస్యం, కరుణ, అందరూ ఒక్కటేనన్న సందేశాన్ని మహాకుంభ్ ద్వారా ప్రపంచానికి చాటిచెప్పనున్నట్టు యోగి తెలిపారు.

## తెలుగు పంచాంగం 26/1/2025,ఆదివారం

సమయ సమాచారం:
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:05
తిథి:
కృష్ణ పక్ష ద్వాదశి
ప్రారంభం: జనవరి 25 రాత్రి 9:15
ముగింపు: జనవరి 26 రాత్రి 11:45
నక్షత్రం:
ఉత్తర
ప్రారంభం: జనవరి 25 రాత్రి 11:58
ముగింపు: జనవరి 27 ఉదయం 2:32
శుభ సమయాలు:
అమృతకాలం: ఉదయం 7:10 నుండి 8:50 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు:
రాహుకాలం: సాయంత్రం 4:28 నుండి 5:50 వరకు
యమగండం: మధ్యాహ్నం 12:19 నుండి 1:42 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 4:35 నుండి 5:18 వరకు
సాయంత్రం 4:03 నుండి 4:45 వరకు
వర్జ్యం: ఉదయం 6:00 నుండి 7:40 వరకు
పండితుల సూచన:
ఆదివారం రోజున సూర్యనారాయణుడిని పూజించడం విశేష శ్రేయస్సును కలిగిస్తుంది. సూర్యారాధన ద్వారా ఆరోగ్యం మరియు జీవనంలో శాంతి పొందవచ్చు.

## చంద్రబాబు – పవన్ కీలక నిర్ణయం,

### నామినేటెడ్ పదవుల జాబితాల ప్రకటన ..?



**అమరావతి, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):** మూడు పార్టీల కేడర్ కు నామినేటెడ్ పదవుల అంశం పైన చంద్రబాబు – పవన్ ఒక నిర్ణయానికి వచ్చారు. మూడు పార్టీలకు ఎంత శాతం పదవులు ఇవ్వాలో డిసైడ్ చేసారు.

**చంద్రబాబు – పవన్ కసరత్తు**

నామినేటెడ్ పదవుల జాబితాల ప్రకటన తరువాత వచ్చిన స్పందనలతో రెండు పార్టీల అధినేత లు అప్రమత్తం అయ్యారు. గతంలో జరిగిన ఎంపికతో వచ్చిన సమస్యలు రిపీట్ కాకుండా ఎవరికి అవకాశం ఇవ్వాలనే దాని పైన ఒక నిర్ణయానికి వచ్చారు. ఈ మేరకు భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవుల ప్రకటనకు రంగం సిద్దమైంది. సంక్రాంతి లోగానే నియామకాలు పూర్తి చేయాలని తొలుత భావించారు. కానీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న డిమాండ్ తో ప్రస్తుతం సహకార సొసైటీలు, వ్యవసాయ మార్కెట్ కమిటీలకు పాలక వర్గాల నియామకంపై ముమ్మరంగా కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతానికి వీటికి నామినేటెడ్ పాలక మండళు నియమించాలని నిర్ణయించింది.

**తుది కసరత్తు**

మూడు పార్టీల్లో ఎమ్మెల్యేల సీట్లు త్యాగం చేసిన వారికి రాష్ట్ర స్థాయి పదవులు కేటాయించనున్నారు. జనసేన, బీజేపీ నుంచి ఇప్పటికే జాబితాలు ముఖ్యమంత్రికి చేరాయి. మరో విడత చర్చల తరువాత వచ్చే నెల తొలి వారంలో భారీ సంఖ్యలో నామినేటెడ్ పదవుల భర్తీ ప్రకటన ఉంటుందని తెలుస్తోంది.

## ఆకట్టుకున్న మాక్ అసెంబ్లీ




మాక్ అసెంబ్లీలో పాల్గొన్న విద్యార్థులు

**యాచారం,జనవరి 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్ )**
మేడిపల్లి నక్కర్త జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివరం నిర్వహిం చిన మాక్ అసెంబ్లీ ఆకట్టుకుంది. హెచ్ఎం ఉదయశ్రీ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష పాత్ర పోషించి సభ్యులు ప్రశ్నల వర్షం, అధికారపక్షం సమాధానాలతో సందడిగా సాగింది.స్పీకర్‌గా తరుణ్ , ముఖ్యమంత్రిగా రాజశేఖర్, ప్రతిపక్ష నేతగా కీర్తన, స్వత్విక , %బూజ% విద్యార్థులు ఎమ్మెల్యేగా విద్యార్థులు చేపట్టిన పాత్రలు ఆలోచిం పజేశాయి.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు... పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం..

-గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తిస్తాం
-నిర్ణీత సమయంలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి
-మున్సిపల్ అభివృద్ధికి రూ.50 కోట్ల నిధుల మంజూరు
-అపోహలు వద్దు..అర్హులందరికీ సంక్షేమ పథకాలు
-ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
-20 ఏండ్ల కళ నెరవేర్చిన ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు
-16 వ వార్డు అభివృద్ధికి నిరంతరం శాయ,శక్తుల కృషి
-16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి
-తట్టిఅన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి




అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ప్రజాప్రతినిధులు

**ఇబ్రహీంపట్నం, జనవరి 25 ( నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ప్రజల అభివృద్ధి,సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అడుగులు వేస్తోందని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. గ్రామసభల ద్వారా నిజమైన లబ్ధిదారులను గుర్తించాలని అధికారులకు సూచించారు. ప్రధానంగా అన్ని వార్డులలో మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. శనివారం పెద్ద అంబర్పేట్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డు తట్టి అన్నారం, పలు వార్డులలో పలు రకాల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, 16 వ వార్డు కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డితో కలిసి శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం తట్టి అన్నారం వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యే మల్ రెడ్డి మాట్లాడుతూ.... గత ప్రభుత్వంలో అభివృద్ధికి నోచుకోలేని మున్సిపాలిటీ, అధికారం చేపట్టిన కాంగ్రెస్ ఏడాదిలోనే వేల కోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు వివరించారు. గత పాలకులు ప్రజల సమస్యలను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. గడిచిన పదేళ్లలో ఏ ఒక్కరికీ రేషన్ కార్డు, ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చిన దాఖలాలు లేవన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే చిత్త శుద్ధితో నిధులను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వార్డులో అభివృద్ధి వేగవంతంగా పరుగులు పెడుతోందన్నారు. అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందుతాయని పేర్కొన్నారు. నిజమైన అర్హులకు ఇవ్వాలనే సంకల్పంతో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించడం జరుగుతుందన్నారు. రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నాయని ఆరోపించారు. మున్సిపాలిటీకి రూ.50 కోట్లను మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రానున్న రోజుల్లో ప్రభుత్వం నుండి మరిన్ని నిధులు వెచ్చించి అభివృద్ధికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం కౌన్సిలర్ దేవిడి గీత వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ...16 వ వార్డులో అన్ని రకాల అభివృద్ధి పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. సుమారుగా వార్డులో రూ.3 కోట్లకు పైగా నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు పేర్కొన్నారు. ప్రజల 20 ఏండ్ల కళ నెరవేర్చి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అవుట్ లెటును ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో ప్రజలకు సేవ చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ఐదేళ్లు అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యేకు, వార్డు ప్రజలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగుల జయశ్రీ రాజు, వైస్ చైర్మన్ చామా సంపూర్ణ విజయశేకర్ రెడ్డి, కమిషనర్ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బర్రె రాజ్ కుమార్, గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కరచారి, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలకు సిద్ధం అవుతున్న అధికారులు

**వనపర్తి, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
తెలంగాణ రాష్ట్రములో గ్రామపంచాయతీ, మున్సిపాలిటీలకు జరగబోతున్న ఎన్నికలకు సంబంధించిన వనపర్తి జిల్లా ఓటర్ జాబితా 373241 ఓటర్ జాబితా తయారైనట్లు,ఈ మొత్తం ఓటర్లకంటే 20%బ్యాలెట్ పత్రాలను అదనంగా ముద్రించడమైనదని, పాలమూరు జిల్లా కేంద్రంలోని శ్రీరామ ప్రింటింగ్ ప్రెస్ నందు ముద్రించబడిన ఈ బ్యాలెట్ పేపర్లు వనపర్తి జిల్లా ఇంటిగ్రేటెడ్ సముదాయంలో భద్రపరచడమైనదని ఓఅధికారి సమాచారం ఇచ్చారు.

## కొండనాగుల పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని సస్పెండ్ చేసిన, డీఈఓ రమేష్ కుమార్


PROCEEDINGS OF THE DISTRICT EDUCATIONAL OFFICER :: NAGARKURNOOL
(Present: Sri A.Ramesh Kumar, M.A.,B.Ed.)

Rc.No.A2/198/2025 Dt.25.01.2025

Sub:- School Education – Sri. P.Srinivas Reddy, S.A. ( English ), ZPHS Kondanagula, MP. Balmoor, Nagarkurnool District – Suspension from service for beating girl students with chappal – Orders – Issued.

Ref:- Mandal Educational Officer, MP. Balmoor report, Dt. 25.01.2025.

& & &

Where as it has come to the notice of the undersigned through reference read above that Sri. P.Srinivas Reddy, S.A. ( English ), ZPHS Kondanagula, MP. Balmoor, Nagarkurnool District has beaten 9th class girl students with his Chappal. Thus he has violated the conduct rules.

And whereas the undersigned after careful consideration of the report and having due regard to the circumstances of the case, it is necessary to place Sri. P.Srinivas Reddy, S.A. ( English ), ZPHS Kondanagula, MP. Balmoor, Nagarkurnool District under suspension with immediate effect.

Now therefore in exercise of the powers conferred under Sub-Rule 1 of 8 of T.S. Civil Services ( CCA ) Rules 1991 Sri. P.Srinivas Reddy, S.A. ( English ), ZPHS Kondanagula, MP. Balmoor, Nagarkurnool District is placed under suspension with immediate effect and he shall continue to be under suspension until conclusion of the disciplinary proceedings.

It is further ordered that during the period of this order remains in force he shall not leave the headquarters without obtaining prior permission of the undersigned.

He will be paid subsistence allowance as per rule F.R. 53 during the period of suspension.

The receipt of the proceedings should be acknowledged.

District Educational Officer,
Nagarkurnool.

To
Sri. P.Srinivas Reddy, S.A. ( English ), ZPHS Kondanagula, MP. Balmoor, Nagarkurnool District
Copy to the MEO MP. Balmoor
Copy to the STO concerned.
Copy submitted to the Dist Collector, Nagarkurnool for favour of kind information

ఉపాధ్యాయునికి జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వు

**బల్మూరు,జనవరి 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్):**
నాగర్ కర్నూలు జిల్లా బల్మూరు మండలంలోని కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఆంగ్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులు జారీచేసిన నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్. కొండనాగుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి 9వ తరగతి విద్యార్థినిని చెప్పుతో కొట్టిన ఘటన వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రసారమైన సంఘటనపై రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ సంచాలకులు నరసింహారెడ్డి జరిగిన ఘటనపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి ఏ రమేష్ కుమార్ కు ఫోన్ ద్వారా మౌఖిక ఆదేశాలు జారీ చెయ్యగా, బల్మూరు మండల విద్యాధికారి నివేదిక ఆధారంగా ఆంగ్ల స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డిని విధుల నుండి సస్పెన్షన్ చేస్తూ నాగర్ కర్నూల్ డిఇఓ రమేష్ కుమార్ శనివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు.

# సమాచార హక్కు చట్టం పోస్టర్లను ఆవిష్కరించిన బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్

-సమాచార హక్కు చట్టం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి
-సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు చంటి ముదిరాజ్



సమాచార హక్కు చట్టం పోస్టర్ను ఆవిష్కరిస్తున్న చీకోటి ప్రవీణ్

**హైదరాబాద్,జనవరి 25 ( నీలగిరి ఎక్స్‌ప్రెస్):** సమాచార హక్కు చట్టాన్ని ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని బిజెపి రాష్ట్ర నాయకులు చికోటి ప్రవీణ్ అన్నారు. సమాచార హక్కు చట్టం పట్ల ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఆర్టీఐ ఆధ్వర్యంలో మార్చి నెలలో రవీంద్ర భారతి లో జరిగే సమాచార హక్కు చట్టం అవగాహన సదస్సు పోస్టర్ ను చికోటి ప్రవీణ్ ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలు, సంస్థల నుంచి సమాచారాన్ని అడిగి తీసుకునే అధికారమే సమాచార హక్కు, సామాన్యుడికి ఏ ఆఫీసుకు వెళ్లిన పని చేయించుకోవడం తనకు కావలసిన సమాచారాన్ని రాబట్టడం కష్టతరమైన నేపథ్యంలో భారత ప్రభుత్వం 12 అక్టోబర్ 2005 తేదీన ఈ సమాచార హక్కు చట్టం అమల్లోకి వచ్చింది. దీనిని ఉపయోగించుకొని ప్రభుత్వ పనులపై సమాచారాన్ని పొందవచ్చు. ప్రభుత్వ పాలనా వ్యవస్థలో ప్రతి భారత పౌరుడు సామాజిక బాధ్యతగా అవినీతి అక్రమాలను నిరోధించడానికి పేద ప్రజలకు ఆర్టీఐ ఆవశ్యకత ఎంతో ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం, రాష్ట్ర మహిళా కార్యనిర్వాహక అధ్యక్షురాలు జి.ప్రియా రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గుండెల రాయుడు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి యార కార్తీక్ రెడ్డి, హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రాసునూరి లక్ష్మణ్, హైదరాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి వింజమూరి గణేష్,మేడ్చల్ జిల్లా కన్వీనర్ రామక్రిష్ణ, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మల్లం శ్రీనివాస్,రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి అంతటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలో ఇర్విన్ విద్యార్థికి ద్వితీయ బహుమతి



జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి నుండి ప్రశంసా పత్రం అందుకుంటున్న విద్యార్థి

**మాడుగుల, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలలో మాడుగుల మండలం ఇర్విన్ విద్యార్థి ఆకుతోట స్నోహిత్ ద్వితీయ బహుమతి పొందినట్లు గర్వంగా తెలియజేస్తున్నాము. 'ప్రజాస్వామ్యంలో ఓటరు పాత్ర" అనే అంశంపై నిర్వహించిన పోటీలలో స్నోహిత్ బహుమతి గెలుచుకున్నాడు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి ఈ బహుమతిని స్నోహిత్ కి అందజేశారు. ఇర్విన్ గ్రామ పెద్దలు, యువకులు మరియు గాదేమోని చంద్రశేఖర్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు స్నోహిత్ ను అభినందించారు.

# ఆమనగల్లు 12వ వార్డ్ లో సీసీ రోడ్డు పనులకు భూమి పూజ



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్ రాంపాల్,కౌన్సిలర్ ఝాన్సీ రాణి

**ఆమనగల్లు, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్):**
లఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డ్ పరిధిలోని సీసీ రోడ్డు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 12వ వార్డు కౌన్సిలర్ చుండూరు శేఖర్ ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా మాజీ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి, మున్సిపల్ చైర్మెన్ రాంపాల్ నాయక్ మరియు వైస్ చైర్మన్ దుర్గయ్య పాల్గొన్నారు. St మోర్చా రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కళ్యాణ్ నాయక్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ?5 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టబడుతుందని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీశైలం యాదవ్, లక్ష్మణ్, దివ్య శ్రీకాంత్ సింగ్, కృష్ణ నాయక్, చిన్న కేశవులు, విక్రం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతి పొందిన ఎస్సై యాదయ్యను సన్మానించిన అమనగల్ మున్సిపాలిటీ కౌన్సిలర్




ఎస్సై యాదయ్యని సన్మనిస్తున్న నాయకులు

**ఆమనగల్లు, జనవరి 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఏఎస్ఐ యాదయ్య ఎస్సైగా ప్రమోషన్ పొందినందుకు ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతూ సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ సుందూరు ఝాన్సీ శేఖర్, 11వ వార్డు కౌన్సిలర్ బైకని యాదమ్మ, శ్రీశైలం యాదవ్, బిజెపి సీనియర్ నాయకులు జెనిగల గిరి యాదవ్, గౌడ సంఘం నాయకులు గుండ్రాతి రామన్ గౌడ్ పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్స్ డే వేడుకలు



జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేస్తున్న ఓటర్లు

**ఆమనగల్లు, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ర్యాలీ, మానవహారం, ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ప్రతినిధులు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత ప్రాధాన్యత కలిగినదని, ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారా సమాజంలో మార్పులు తీసుకురావడమే సాధ్యమని వారు సూచించారు. ర్యాలీలో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది, మరియు వివిధ సంఘాల సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మానవహారం ఏర్పాటు చేసి ఓటు హక్కు ప్రాధాన్యంపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా ప్రతిజ్ఞ చేయించి, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని కోరారు. ప్రజలలో చైతన్యం పెంపొందించేలా ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ శీను, తహసిల్దార్ సిహెచ్ లలిత, మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, ఎంఈఓ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## దోడ్డమోని వెంకటమ్మ కుంటుబ సభ్యులను పరామర్శించిన బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం శ్రీనయ్య



**ఆమనగల్లు, జనవరి 25(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన దోడ్డమోని వెంకటమ్మ (75) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిజెపి పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సింగం శ్రీనయ్య దోడ్డమోని వెంకటమ్మ మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబా సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో వి. విరేష్ గౌడ్, బోల్లు శేఖర్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో అర్హులందరికి సంక్షేమ పథకాలు

-వరికుప్పల సుధాకర్
-కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి



**యాచారం,జనవరి 25( నీలగిరి ఎక్స్‌ప్రెస్ ):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26 అనగా నేటి నుండి రాష్ట్ర ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న రేషన్ కార్డులు , రైతు భరోసా , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , ఇందిరమ్మ ఇండ్లు లాంటి గొప్ప సంక్షేమ పథకాలను అమలు చేయబోత ఉన్నది కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల. సుధాకర్ అన్నారు . తెలంగాణ రాష్ట్రము లో ముఖ్యమంత్రి ఎనుముల . రేవంత్ రెడ్డి సారధ్యం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ అభివృద్ధి ప్రదతః కాబోయే మంత్రి వర్యులు స్థానిక ఎమ్మెల్యే శ్రీ మల్ రెడ్డి రంగారెడ్డి నేతృత్వం లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గము లో మరియు రంగారెడ్డి జిల్లాలో ప్రతి పేద వాడికి అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ సంక్షేమ పథకాలు అందుతాయి . కాంగ్రెస్ పార్టీ అధికారము లోకి రాగనే ఇప్పటికే రాష్ట్ర మహిళల కొరకు ఆర్ .టి .సి ఉచిత బస్ ప్రయాణము , పేద మహిళల కొరకు 500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ , 200 యూనిట్ల లోపు ఉచిత కరెంట్ ఇస్తుంది అదేవిధంగా చరిత్రలో నిలిచిపోయేవిధముగా రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ ని కూడా చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వనీది. రైతులకు సన్న వడ్లకు 500 రూ. బోనస్ ఇస్తుందని రాజీవ్ ఆరోగ్య శ్రీ కింద ప్రతి పేదవాడికి 10 లక్షల రూ. వరకు కార్పొరేట్ వైద్యము ప్రభుత్వం అంధిస్తుంది నిరు ఉద్యోగులకుదాదాపు 60 వేల ఉద్యోగాల బర్తీ చేసింది . ఇందిరమ్మ ఇండ్లను ప్రతి నియోజకవర్గనికి మొదటి విడతలో 3500 ఇండ్లు చొప్పున కేటాయించగా మన ఎమ్మెల్యే ఇంకో 500 ఇండ్లు ముఖ్యమంత్రి తో మాట్లాడి మన నియోజకవర్గనికి తీసుకురావడానికి ప్రయతిస్తానాని హామీ ఇవ్వడము జరిగింది . అర్హులందరికీ రేషన్ కార్డులు వస్తయి .అర్హులైన ప్రతీ రైతుకు రైతు భరోసా వస్తుంది .రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద సంవత్సరానికి 12000 రూ .ఆర్థిక సాయము చేయబోతున్నది. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమము దృష్ట్య ఇంత గొప్ప పథకాలను అందిస్తున్న తరుణం లో కావలనే ప్రతిపక్ష పార్టీలు ప్రజలను పక్కదారి పట్టించడానికి గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి. గత పాలకులు 10 సంవత్సరాలు పాలించి ప్రతి పేదవాడికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తన్న బి .ఆర్ .ఎస్ పార్టీ ఏ ఒక్కరికి ఒక డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదు .ఏ ఒక్కరికి ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు ఏ ఒక్కరికి ఒక కొత్త పింఛన్ మంజూరు చేయలేదు . ఏ ఒక్క రైతుకు కూడా రుణమాఫీ చేయకపోగా ..రైతు వరి పంట వేసుకుంటే ఉరేసుకోవాలన్న నాటి పాలకులు ,, వీళ్ళ మా ప్రభుత్వము గురించి మాట్లాడే నైతిక హక్కు వీరికెక్కడిదని నేను ప్రెశ్నిస్తున్న ,, కనుక ప్రజా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలను చూసి ఓర్వలేకే ఇలా గ్రామా సభలలో అల్లర్లు చేస్తూ పథకాలు ప్రజలకు చేరకుండా గ్రామా సభలలో అధికారులను అడ్డుకుంటూ ప్రజలకు తప్పుడు సంకేతాలను తప్పుడు సమాచారన్నీ ఇస్తున్నారు సుధాకర్ ... ఎవ్వరు కూడా ఈ ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయములో ఆందోళన చెందవద్దు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలు నమ్మవద్దు . ఇది కాంగ్రెస్ ప్రజా ఇందిరమ్మ ప్రభుత్వం పేదల పక్షాన నిలబడే ప్రభుత్వము మాట ఇస్తే నిలబెట్టుకునే ప్రభుత్వం .నిన్నా మొన్న గ్రామసభలలో సంక్షేమ పథకాల లిస్ట్ లలో పేర్లు రాని అర్హులైన ప్రతి ఒక్కరు మల్లి అధికారుల సహకారంతో గ్రామా పంచాయితీలో కానీ లేదా ఎంపిడిఓ ఆఫీస్ లో కానీ మల్లి దరకాస్తు చేసుకోగలరని మనవి. ప్రతి సంక్షేమ పథకం ప్రతి పేదవాడికి అందిచడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని సుధాకర్ తెలిపారు.

# 47వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ U -19 ట్వంటీ-20 క్రికెట్ టోర్నమెంట్ హైదరాబాద్ క్రికెట్ జట్టు దే

**హైదరాబాద్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
హైదరాబాద్‌లోని ఎల్‌బి క్రికెట్ స్టేడియంలో శనివారం జరిగిన 47వ ఆల్ ఇండియా రాజీవ్ గాంధీ డే/నైట్ అండర్-19 ట్వంటీ-20 క్రికెట్ టోర్నమెంట్‌లో హైదరాబాద్ 35 పరుగుల తేడాతో తమిళనాడును ఓడించి టైటిల్‌ను గెలుచుకుంది. ఈ సందర్భంగా వి.హనుమంత రావు, శివసేన రెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్, తెలంగాణ , ఎం ఎస్ కె ప్రసాద్, మాజీ భారత క్రికెటర్ %ড% చీఫ్ సెలెక్టర్ బీసీసీఐ, విజేత జట్లకు బహుమతులను, సిఎఫ్ఐ వర్కింగ్ శంభుల శ్రీకాంత్ గౌడ్, సిఎఫ్ఐ ప్రెసిడెంట్ %ా%. ఆది అవినాష్, సయ్యద్ సాదిక్ పాషా సిఎఫ్ఐ అమర్జిత్ కుమార్, సిఎఫ్ఐ సెక్రటరీ జనరల్, సిఎఫ్ఐ జాయింట్ సెక్రటరీ రజనీకాంత్ గౌడ్ కూడా హాజరయ్యారు. భారత క్రికెట్ సమాఖ్య చైర్మన్ వి.హనుమంత రావు ప్రకారం, ఈ టోర్నమెంట్‌ను క్రమం తప్పకుండా నిర్వహించడం యొక్క ప్రాథమిక లక్ష్యం మరియు లక్ష్యం జూనియర్ %ড% పేద క్రికెటర్లను తీర్చిదిద్దడం మరియు వారి నైపుణ్యాన్ని మెరుగుపర్చడానికి మరియు వారి ప్రతిభను ప్రదర్శించడానికి వారికి తగిన ప్లేట్‌ఫారమ్ ఇవ్వడం. జాతీయ ఒంటరి %ড% సొసైటీ ప్రాంతంలోని గ్రామీణ ప్రాంతాలు/బ్యాక్‌వర్డ్ విభాగం యొక్క యువ తరం కూడా డ్రగ్ వ్యసనం నుండి అరికట్టడానికి. దాని ప్రారంభం నుండి, భారత క్రికెట్ సమాఖ్య గత 18 సంవత్సరాలుగా హైదరాబాద్ మరియు భారతదేశం అంతటా ప్రత్యేక గ్రామీణ భారతదేశం అంతటా అట్టడుగు స్థాయి నుండి పురుషులు మరియు మహిళల కోసం క్రికెట్ క్రీడను ప్రోత్సహించడం మరియు




నిర్వాహకుల నుంచి ట్రోఫీ అందుకుంటున్న హైదరాబాద్ జట్టు

అభివృద్ధి చేయడం కోసం నిరంతరం కృషి చేస్తోంది.(2006) నిరంతరంగా. ఈ 47వ అఖిల భారత క్రికెట్ టోర్నమెంట్‌లో శ్రీలంక, దుబాయ్, యూఏఈ, తమిళనాడు, బీహార్, కర్ణాటక, చెన్నై, విదర్భా, తెలంగాణ, బెంగళూరు, మహారాష్ట్ర %ড% హైదరాబాద్‌తో సహా మొత్తం 12 జట్లు పాల్గొన్నాయి. టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాళ్లు హైదర్సబాద్‌కు చెందిన ఉత్తమ బౌలర్ అశ్వద్ రాజీవ్ (5 మ్యాచ్‌ల్లో మొత్తం 11 వికెట్లు).చెన్నైకి చెందిన ఉత్తమ ఫీల్డర్ సంజయ్ ఆర్.
హైదరాబాద్ బెస్ట్ వికెట్ కీపర్ వరుణ్ వినోద్. చెన్నైకి చెందిన బెస్ట్ బ్యాట్స్‌మెన్ జిఎం గోకుల్ (6 మ్యాచ్‌ల్లో మొత్తం 201 పరుగులతో). బెస్ట్ ఆల్ రౌండర్ %ড% టోర్నమెంట్‌లో అత్యుత్తమ ఆటగాడు హైదరాబాద్‌కు చెందిన ఎం. సాయి కార్తికేయ (మొత్తం 126 పరుగులు %ড% 9 వికెట్లు తీశాడు. ఫైనల్ మ్యాచ్ మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ హైదరాబాద్‌కు చెందిన యశ్వీర్ క్లెయిమ్ చేశాడు. 4 వికెట్లు ముందుగా బ్యాటింగ్ చేసిన హైదరాబాద్ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 192 పరుగులు చేసింది యాదవ్ అత్యధికంగా 54 పరుగులు, ఆరూన్ జార్జ్ 44 పరుగులు, రెడ్డితో కలిసి 23 పరుగులు, వరుణ్ వినోద్ 17 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు, బౌలింగ్‌లో చింతల నిషాంత్ రెడ్డి 17 పరుగులు చేసి హున్నీ సైనీ 3 వికెట్లు, సిద్ధార్థ్, హర్షన్ ప్రణవ్ 2 వికెట్లు తీశారు. 2 వికెట్లు హ్యారీ స్టాన్స్ %ড% చిరాగ్ గెహ్లాట్ ఇద్దరూ 1-1 వికెట్లు సాధించారు ఈ మ్యాచ్‌లో ప్రతి ఒక్కరు ఛేదించిన తమిళనాడు జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లకు 157 పరుగులు చేసి 35 పరుగులతో విజయం సాధించింది. బౌలింగ్‌లో యశ్వీర్ 3 వికెట్లు, చింతల నిశాంత్ 2 వికెట్లు తీయగా, రాహుల్ కార్తికే, కరణ్ యాదవ్, అభినందన్ 1-1 వికెట్లు తీశారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం పాల్గొన్న ఏడెల్లి అజయ్

**అంబర్పేట్,జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా అంబర్పేట నియోజకవర్గం బాగ్ అంబర్పేట్ డివిజన్లోని భరత్ నగర్ కమ్యూనిటీ హాల్ పోలింగ్ బూత్ సెంటర్ 39, 40, 41లో బి ఎల్ వో సూపర్వైజరీ ఆఫీసర్ అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిజ్ఞ కార్యక్రమంలో సికింద్రాబాద్ పార్లమెంట్ బిజెపి సంయుక్త కన్వీనర్ ఏడెల్లి అజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏడెల్లి అజయ్ మాట్లాడుతూ స్వాతంత్రం సిద్ధించిన తర్వాత రాజ్యాంగాన్ని రూపొందించిన ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అన్ని వర్గాల ప్రజలు ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కావాలని అందరికీ ఓటు హక్కుని కల్పించిన మహెూన్నతుడని కొనియాడారు. ప్రపంచ దేశాల్లో చాలావరకు మహిళలకు ఓటు హక్కు ఉండదు అది చర్చకు వచ్చినప్పుడు అన్ని వర్గాలకు అదే విధంగా మహిళలకు కచ్చితంగా ఓటు హక్కు ఉండాల్సింది అని గంటపదంగా చెప్పి దానిని రాజ్యాంగంలో పొందుపరిచినటువంటి మహనీయుడు అంబేద్కర్ ఇచ్చిన ఆయుధాన్ని అందరూ సద్వినిగా పరుచుకోవాలని ప్రతి యువకుడు యువతీ తమ పేరుని విధిగా ఓటర్ లిస్ట్ లో నమోదు చేయించుకోవాలని రాబోయే రోజుల్లో జరిగే ఎటువంటి ఎన్నికల్లో ప్రజాస్వామ్యాన్ని బలపరిచే విధంగా భారతదేశ పౌరులు అందరూ కదలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు సుజాత, సువర్ణ, పరమేష్ మరియు ఇతర ఓటర్లు పాల్గొనడం జరిగింది.



ఓటర్లతో ప్రతిజ్ఞ చేయిస్తున్న అజయ్

# జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు

**– మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్**



**కడ్తాల్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కును రాజ్యాంగ బద్ధంగా డా. బి ఆర్ అంబేద్కర్ కలిపించారని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే గుర్క జైపాల్ యాదవ్ అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలో ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ పాటుపడ్డారని తెలిపారు. అదేవిధంగా, కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు ఇస్తామని అర్హులైన పేదలకు కాకుండా కాంగ్రెస్ నేతలకు ఇస్తుందని, ఇందిరమ్మ ఇల్లు పేరిట ఇల్లు భూమి లేని వారికి, ప్లాటు ఉన్న పేదలందరికి ఇవ్వకుండా కాలక్షేపం చేస్తుందని అన్నారు. రాబోయే లోకల్ బాడీ ఎలక్షన్స్ కోసం కాంగ్రెస్ ఆడుతున్న నాటకమని, గ్రామ సభలు అని నిర్వహించి పోలీసుల ఆధీనంలో ప్రజలను బంధించి గ్రామ సభలు నిర్వహిస్తున్నారని, దీనిని ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని తెలిపారు. అర్హులైనప్పటికీ కేవలం 20 శాతం మందికే అప్లికేషను తీసుకున్నారని, అవి కూడా ఇస్తారో లేదో తెలియదని, కాంగ్రెస్ కాలక్షేపం చేస్తుందని అన్నారు. రేవంత్ రెడ్డి మండలానికి ఒక్కొక్క గ్రామానికి పైలెట్ ప్రాజెక్ట్ గా మంజూరు చేస్తానని చెప్పడంలోనే ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గత సంవత్సరం నుండి ఇప్పటి వరకు రైతు బంధు ఇవ్వకుండా ఒక్కో ఎకరానికి 17,500 బాకీ ఉందని అన్నారు. కాంగ్రెస్ అంటేనే స్కాంగ్రెస్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీ నరసింహ రెడ్డి, కడ్తాల్ మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్, డీసీసీబీ డైరెక్టర్ గంప వెంకటేష్, మాజీ ఎంపీటీసీలు లచ్చిరామ్ నాయక్, చంద్రమౌళి, విజయడైరీ BMC మాజీ చైర్మన్ గుర్క కృష్ణయ్య యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గంప శ్రీను, కదారి రామకృష్ణ, లయక్ అలీ, జోగు వీరన్న, కంబాల పల్లి అంజి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ, చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.
**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.
చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

# రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక పది వేలు సాయం



**కడ్తాల్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన గురిగళ్ళ శేఖర్ గత కొన్ని రోజులుగా పక్షవాతంతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, కడ్తాల్ మాజీ జెడ్పిటిసి జర్పుల దశరథ్ నాయక్ శేఖర్ ఇంటికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. తదుపరి కడ్తాల్ గ్రామానికి చెందిన వరికుప్పల కృష్ణయ్య కుమార్తె దీపిక గత కొన్ని రోజులుగా మానసిక స్థితి బాగాలేక అనేక ఇబ్బందులకు గురవుతున్న కృష్ణయ్యను పరామర్శించి, వారి కుటుంబానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 వేల రూపాయల ఆర్థిక సాయం అందించగా, కడ్తాల్ గ్రామ కమిటీ అధ్యక్షుడు, మాజీ ఉప సర్పంచ్ కదారి రామకృష్ణ 10,000 ఆర్థిక సాయం అందించారు. అలాగే గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా 5000 రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ వెంకటేష్ మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహారెడ్డి హరిచంద్ నాయక్ రైతు సమితి అధ్యక్షులు నరసింహ మాజీ డైరెక్టర్ లాయక్ ఆలీ నాయకులు రామచంద్రయ్య వెంకటేష్ పాండు మహేష్ అంజి శ్రీకాంత్ రాజు కర్ణాకర్ సత్యం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ పాలక వర్గ సమావేశాలలో మీడియాకు అనుమతించాలి.!

**-న్యాయస్థానాల్లో సైతం జరిగే విచారణలను లైవ్ స్ట్రీమ్ ద్వారా ప్రజలు వీక్షిస్తున్న పరిస్థితి ఉంది.!**
**-దీన్ని పాలకులు గుర్తించుకోవాలి..!**
**-మెయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ...!**



**షాద్ నగర్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఓవైపు దేశంలో న్యాయస్థానాల్లో సైతం జరిగే విచారణలను లైవ్ స్ట్రీమ్ ద్వారా దేశ ప్రజలు వీక్షిస్తున్నారని కానీ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశాలకు మీడియాకు నో ఎంట్రీ ఇచ్చి అధికారులు ఏం సాధిస్తున్నట్టని నెక్స్ట్ జరిగే పాలకవర్గ సమావేశాలలో కచ్చితంగా మీడియాకు అనుమతి ఇవ్వాలని అప్పుడే పాలకవర్గము అధికార యంత్రాంగం తీసుకునే నిర్ణయాలు పట్టణ ప్రజలకు తెలుస్తాయని అభివృద్ధి ఎంత మేరకు జరిగింది అవినీతి. కి ఏమైనా అవకాశాలు ఉన్నాయా ? అనేది బయటకు వస్తుందని మీయిన్ స్ట్రీమ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు మిద్దెల సత్యనారాయణ సూచించారు ప్రజలకు ప్రభుత్వాలకు మీడియా వారధిగా ఉంటుందనేది పాలకులు గుర్తించుకోవాలన్నారు దేశంలో ఎక్కడ ఏం జరిగినా మీడియా ద్వారానే పత్రికల ద్వారానే ప్రజలకు మరియు అధికార యంత్రాంగానికి తెలుస్తుంది కాబట్టి కచ్చితంగా మీడియాకు అనుమతి నఇవ్వాలని అన్నారు...

# గ్రీన్ ఫీల్డ్ రోడ్డుకు వ్యతిరేకంగా బీజేపీ నాయకుల ఉద్యమం


రైతులతో మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

**ఆమనగల్లు, జనవరి 25 (నీలగిరి ఎక్ర్పెస్)**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు మున్సిపాలిటీ మూడవ వార్డు సాకీబండ తండా గ్రీన్ ఫీల్డ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులను పరామర్శించడానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి, గ్రీన్ ఫీల్డ్ రోడ్డులో మూడు పంటలు పండించే భూములను కోల్పోతున్నారని, మీకోసం ఉద్యమాన్ని ఉధృతం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి కన్ను విప్పు అయ్యేలా చేస్తామని, గిరిజన రైతులకు భారతీయ జనతా పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. 765 జాతీయ రహదారిని ఆరు లైన్లుగా చేసి దానినే మరింత అభివృద్ధి చేయాలని, కానీ రైతు భూములు గుంజుకోవాలని చూస్తే భారతీయ జనతా పార్టీ రైతుల పక్షాన పోరాడుతుందని, రైతుల కోసమే నిలబడుతామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరిక జారీ చేశారు. గ్రీన్ ఫీల్డ్ రోడ్ పథకాన్ని విరమించుకోవాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజన పక్షాన ఉద్యమం ఉధృతంగా చేస్తామని తెలిపారు. తెలంగాణ బిజెపి పార్టీ ఎస్టి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కళ్యాణ్ మాట్లాడుతూ, ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడం ఖాయమని, గ్రీన్ ఫీల్డ్ రోడ్ పేరుతో గిరిజన భూములను లాగుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం ద్వంద వైఖరిని వెంటనే వీడాలని, లేని పక్షంలో గిరిజన పక్షాన గిరిజన బిడ్డల కోసం ఎంతటి ఉద్యమమైన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన తండవాసులకు ప్రతి రైతుకు పేరుపేరునా నమస్కారాలు తెలిపారు.

# వనపర్తి పట్టణంలో 43 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శ్రీకారం.

**-మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పనుల ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని 33 వార్డులల్లో శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి.**



**వనపర్తి కలెక్టరేట్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
దినదినాభివృద్ధి చెందుతున్న వనపర్తి పట్టణంలో 43కోట్ల రూపాయలతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సంబంధించి శనివారం వనపర్తి మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి పాల్గొని, భూమి పూజలు, శంకుస్థాపనలు చేశారు మొదట పట్టణంలోని బాలానగర్ ఎర్రగుట్ట కాలనీలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే పట్టణంలోని వార్డులలో స్థానిక కౌన్సిలర్లతో కలిసి, సిసి రోడ్లకు, కమ్యూనిటీ హాల్లో కోసం, మురికి కాలువల నిర్మాణం కోసం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. పట్టణంలోని అభివృద్ధి పనులలో ఎలాంటి బేధాభిప్రాయాలు ఉండవని పార్టీలకతీతంగా అభివృద్ధి పనులు చేపడతామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పట్టణంలోని 33 వార్డులకు వార్డు వార్డుకు తిరుగుతూ ఎమ్మెల్యే పనులను ప్రారంభించారు. పట్టణంలోని ప్రతి వార్డులోని ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామని, వీధి దీపాలు తాగునీటి సౌకర్యం, లాంటి మౌలిక కల్పిస్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా వార్డులోకి వచ్చిన ఎమ్మెల్యేకు ప్రజలు శాలువాలతో, పూలమాలలతో సన్మానించారు. బిలిమక్కా ను సందర్శించుకుని వచ్చిన 6 వ వార్డుకు చెందిన లియాకత్ అలీ గారిని ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించారు. రామాలయం సమీపంలోని 27వ వార్డుకు చెందిన బయ్య శేఖర్ చాట్ బండారు ఎమ్మెల్యే ప్రారంభించారు. పదవ వార్డులో ఎస్సీ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే తాగునీటి బోర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాసుస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి ఆదిత్య, నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ 33 వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, వార్డుల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఫోటో రైట్ అప్:: 31 వ వార్డు బసవన్న గడ్డలో సిసి రోడ్లు , కాలువల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మెగారెడ్డి.

# మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డు - హర్షం వ్యక్తం చేసిన తల్లోజు ఆచారి



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
సామాజిక ఉద్యమకారుడు మంద కృష్ణ మాదిగకి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డు ప్రకటించడం హర్షనీయం. ఈ సందర్భంగా, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు మరియు బిజెపి జాతీయ నేత తల్లోజు ఆచారి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

# దేవాలయ పునర్ నిర్మాణం కోసం ప్రత్యేక సమావేశం

**పర్వతాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం భూమి పూజ**



**షాద్ నగర్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

షాద్ నగర్ పట్టణంలోని 15 వ వార్డులో గల పర్వతాంజనేయ స్వామి దేవాలయ పునర్నిర్మాణం కోసం కాలనీ వాసులు కలిసి ఒక నిర్ణయం తీసుకుని అందరూ కాలనీ వాసుల సమక్షంలో భూమి పూజ మరియు కార్యాచరణ మీటింగ్ జరిపారు ...ఇట్టి దేవాలయ అభివృద్ధి కోసం కాలనీ వాసులు సమిష్టిగా కృషి చేయాలని యోచించారు. ఇట్టి కార్యక్రమంలో కాలనీ వాసులు మరియు చింటు (ప్రతాప్ రెడ్డి), ఎంకేపల్లి యాదగిరి, ప్రభాకర్, సత్తయ్య, రవి, రాజు, మణికంఠ, శ్యాం, శంకర్, యాదయ్య, నవీన్, మోహన్ , నరేష్, జగ్గు, సురేందర్, కొత్త అశోక్, పవన్, ప్రవీణ్, పవన్, గుండు , నారాయణ తదితరులు పాల్గొన్నారు.



భారత్ లో పర్యటిస్తోన్న ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంతో.. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ రోజు దిల్లీలోని హైదరాబాద్ హౌజ్ లో సమావేశమై పలు ద్వైపాక్షిక అంశాలపై చర్చించారు. సమావేశం ముగిసిన అనంతరం ఇరుదేశాల నేతలు సంయుక్త మీడియా సమావేశం నిర్వహించారు.

# ధనరాజ్ గౌడ్ కి స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ధనరాజ్ గౌడ్ కి స్వదేశీ ఆగమనాన్ని పురస్కరించుకొని రాఘవేందర్ మరియు కిరణ్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. తమ మిత్రుడు ధనరాజ్ గౌడ్ స్వదేశానికి తిరిగి రావడం పట్ల రాఘవేందర్ మరియు కిరణ్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు ధనరాజ్ కి శుభాకాంక్షలు తెలుపుతూ, అతని మరింత ఉన్నత విజయాలను ఆకాంక్షించారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ధర్మారెడ్డి విమర్శలు.

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్.**

**నడికూడ 25 జనవరి (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లో చేసిన అభివృద్ధిని చూసి ఓర్వలేకనే పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నడి కూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. శనివారం రోజున మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలిలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై ధర్మారెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శవయాత్ర, దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం మండల ప్రధాన కార్యదర్శి డాక్టర్ మల్హల్ రావు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను సక్రమంగా నిర్వహిస్తున్న క్రమంలో గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేసే విధంగా పారదర్శకంగా చేస్తున్న తరుణంలో గ్రామసభల్లోకి బిఆర్ఎస్ కార్యకర్తలను పంపి గందరగోళం సృష్టిస్తున్నారని అన్నారు. నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుండా బిఆర్ఎస్ నాయకులు కుట్ర చేస్తున్నారని తెలిపారు. గత పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేగా నియోజకవర్గానికి ధర్మారెడ్డి చేసింది ఏమీ లేదని, తన సొంత ఆస్తులు పెంచుకోవడం పైన దృష్టి పెట్టారన్నారు. అంకితభావంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే రేవూరు పై అనుచిత వ్యాఖ్యలు సరికాదని తెలిపారు. రేవూరిపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేది లేదని, గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీని ప్రజలు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తరిమికొడుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**వనపర్తి, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**



18 సంవత్సరాల వయస్సు నిండిన ప్రతి ఒక్కరిని ఓటర్లుగా నమోదు చేయడం, పారదర్శకంగా ఎన్నికలు నిర్వహించడమే భారత ఎన్నికల కమిషన్ ముఖ్య ఉద్దేశమని అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల నుండి భారీ ర్యాలీ నిర్వహించారు. అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. ర్యాలీ ఐడిఓసి సమావేశ మందిరం వరకు కొనసాగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ మాట్లాడుతూ, ఓటు హక్కు సామాన్యులకు వజ్రాయుధం లాగా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకోవాలన్నారు. వనపర్తి జిల్లాలో 2.8 లక్షల ఓటర్లు ఉన్నారని, 50 శాతం మహిళా ఓటర్లు ఉన్నారని తెలిపారు. 2023, 2024 లో విజయవంతంగా ఎన్నికలు నిర్వహించామని చెప్పారు. అదనపు కలెక్టర్ జీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావాలని సూచించారు. యువ ఓటర్లను ప్రోత్సహించడం, కొత్త ఓటర్లను నమోదు చేయడం, సమానంగా ఓటు హక్కు కల్పించడం ఎన్నికల కమిషన్ ఉద్దేశమని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్, యువ ఓటర్లు, పాత్రికేయులు, దివ్యాంగులు, మహిళా ఓటర్లు, ట్రాన్స్ జెండర్ ఓటర్లకు సన్మానం చేశారు. ఉత్తమంగా పనిచేసిన ఏఆర్ఓలకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు, మెమెంటోలను ప్రదానం చేశారు. వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, తహసిల్దార్లు, విద్యార్థులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బాలికలను సంరక్షించడం సామాజిక బాధ్యత

**-ఎన్ఎఫ్ఐ డబ్ల్యు నేతలు**



**వనపర్తి, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్) :**
బాలికలను సంరక్షించటం విద్యాబుద్ధులు నేర్పి భవిష్యత్తు అందించటం సామాజిక బాధ్యతగా భావించాలని భారత జాతీయ మహిళా సమాఖ్య(ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు) ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షురాలు కళావతమ్మ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కృష్ణవేణి, గీత అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం నేపథ్యంలో ఎన్ఎఫ్ఐ డబ్ల్యు ఆధ్వర్యంలో శనివారం వనపర్తి జిల్లా ఆఫీసులో కృష్ణవేణి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. మన వ్యవస్థలో మగ పిల్లలు ఎక్కువ, ఆడపిల్లలు తక్కువ అనే అభిప్రాయం ఉందని తొలగించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.మగ పిల్లలతో సమానంగా అన్ని వృత్తుల్లో ఉద్యోగాల్లో ఆడపిల్లలు సత్తా చాటుతున్నారు. వంట ఇంటి నుంచి అంతరిక్షం వెళ్లే దాకా మహిళలు ఎదిగారన్నారు. సర్పంచ్ నుంచి ప్రధానమంత్రి వరకు రాణించి పాలనలో తమ ముద్ర వేస్తున్నారన్నారు. విద్యలో ఉద్యోగంలో పురుషులకు మహిళలు తీసిపోవటం లేదన్నారు. తమ కుటుంబాల్లో ఆడపిల్లలు పుట్టకూడదని నూటికి 90 శాతం కోరుకుంటున్నారన్నారు. ఆడపిల్లకుచదువు, పెళ్లి భారంగా పలువురు భావిస్తున్నారన్నారు. మగ పిల్లల కంటే ఆడపిల్లల సంఖ్య తగ్గి మగ పిల్లలకు ఈడు దాటిన పెళ్లిళ్లు కాని పరిస్థితి సమాజంలో ఉందన్నారు. ఈ పరిస్థితిపై తల్లిదండ్రులు కళ్ళు తెరవాలి అన్నారు. దుర దృష్టవశాత్తు బాలికల హత్యలు, అత్యాచారాలు, వేధింపులు, అణచివేత కొనసాగుతున్నయని అరికట్టేందుకు ప్రభుత్వం చేస్తున్న కృషి సరిపోవటం లేదన్నారు. సమాజం బాధ్యత తీసుకోవాలని కోరారు. మహిళా సంఘం పక్షాన తల్లిదండ్రులను చైతన్యవంతం చేయాలని కోరారు. నాయకులు కళావతమ్మ, జయమ్మ, భూమిక, శిరీష, జయశ్రీ, పద్మ, జ్యోతి, దేవమ్మ, నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# యదేచ్ఛగా పేదల ప్లాట్ లు కబ్జా చేసే యత్నం

**-ప్లాట్లలో ఉన్న కడీలు బుల్ డోజర్ తో తీసిన వైనం**
**-దీని వెనుక ఉండి తతంగం నడిపిస్తున్నది ఎవరు**



**న్యాయం చేయాలంటూ బాధితుల ఆవేదన**

చౌదర్ గూడ, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్): రంగారెడ్డి జిల్లా చౌదర్ గూడ మండలం లాల్ పహాడ్ చౌరస్తా నుండి కంకల్ వెళ్లే దారిలో గల రెడ్ హిల్స్ వెంచర్ లో 2012 లో సర్వే నెంబర్ 86,86/ E, 86/EE లో మొత్తం 5 ఎకరాల 24 గుంటలు భూమి యజమానులు హనుమాన్సా, బేనుగేని వెంకటయ్య, వద్ద బిజు నర్సిములు, M. A **హాజీ,** ఆకుల శ్రీనివాస్, బాలాజీ, వెంకటేష్ లు కొనుగులు చేసి సదరు భూమిలో ప్లాట్లను చేసి విక్రయించారు.ఇప్పుడు ఆ భూమి మాదే అంటు సూరారం నర్సిములు, సూరారం చంద్రయ్య, సూరారం జంగమ్మ మరియు బోయ శంకర్ లు సదరు భూమి వద్దకు వచ్చి బుల్ డోజర్ తో ప్లాట్ల కడీలు తొలగించి భూమిని చదును చేశారు. ఇదేంటి దౌర్జన్యం అంటు సదరు ప్లాట్ల యజమానులు అడుగగా ఇది మా భూమి అంటు ఎవరైనా అడ్డం వస్తే అంతు చూస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం సదరు ప్లాట్లు కొనుగులు చేసిన సుమారు 200 మంది బాధితులు తమకు న్యాయం చేయాలని తాము పేదవాళ్ళం అని పైసా పైసా కూడబెట్టి ప్లాట్లు కొన్నామని ఇప్పుడు ఎవరో వచ్చి ఇలా దౌర్జన్యం చేయడం ఏంటని అంటున్నారు. సదరు భూమి కొన్న M. A హాజీ తదితరులు చౌదర్ గూడ పోలీస్ స్టేషన్ కు వెళ్లి తమవద్ద ఉన్న డాక్యుమెంట్స్ చూయించి సదరు ఖబ్జా కు వచ్చిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కంప్లైంట్ ఇచ్చారు.

**సదరు వ్యక్తులపై కేసు నమోదు చేశాం ఎస్సై విజయ్**

ఈ విషయం గురించి చౌదర్ గూడెం ఎస్సై విజయ్ ను వివరణ అడుగగా పేదవారికి చెందిన ప్లాట్లను ఖబ్జా చేసే ప్రయత్నం చేసిన మాట వాస్తవమే అని సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేశామని తెలిపారు.

# వ్యవసాయ శాఖ అధికారుల అసోసియేషన్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరించిన వ్యవసాయ కమిషన్

**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)**



బి ఆర్ కె భవన్ లో రైతు కమిషన్ కార్యాలయంలో ఈరోజు రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కేవీయన్ రెడ్డి, భవాని రెడ్డి, గడుగు గంగాధర్, రాములు నాయక్, చెవిటి వెంకన్న యాదవ్ తో కలసి అగ్రికల్చర్ అధికారులు అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ అగ్రికల్చర్ అధికారుల అసోసియేషన్ రైతు సమస్యలు, అగ్రికల్చర్ ఉద్యోగుల సమస్యలను వివరించింది. అదేవిధంగా, రైతులకు రుణమాఫీ, 500 రూపాయలు బోనస్ ఇవ్వడం వల్ల రైతులు హ్యాపీగా ఉన్నారని తెలిపారు. ఫామ్ మెకనైజేషన్ అంశంలో, వ్యవసాయ పరికరాలు, పనిముట్లను కూడా అందించడం మంచిదని వివరించారు. రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి మాట్లాడుతూ, త్వరలో సర్కారు 26 కోట్లతో వ్యవసాయ పనిముట్లు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. సమావేశంలో వివిధ అంశాలపై చర్చించి, తెలంగాణ అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రికల్చర్ డైరీ 2025 ను ఆవిష్కరించారు.

# చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ఘనంగా పల్లకీ సేవ

**-భక్తులకు అన్నదానం చేసిన శ్రీజ, వెంకటరమణ గౌడ్ దంపతులు**




**షాద్ నగర్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటి పరిధిలోని సోలిపూర్ చౌడమ్మగుట్ట శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భజన భక్త బృందం సభ్యుల ఆధ్వర్యంలో స్వామివారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి విగ్రహాన్ని పల్లకిలో మోస్తూ శ్రీరామ జయరామ, జయ జయ రామ నినాదాలతో ఆట పాటలతో, భజనలతో భక్తులు పెద్ద ఎత్తున ఊరేగింపు నిర్వహించారు. భక్తి పాటలు భజనలతో ఆలయంలో శ్రీరామ నామస్మరణ మార్మోగింది. ఆలయ ప్రధాన అర్చకులు రఘుపతిరావు, రాఘవేంద్ర చార్య, అర్చకులు ప్రమోద్, సునీల్ పంతుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆరవ వార్డు కౌన్సిలర్ గా ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తి చేసుకున్నందుకు కౌన్సిలర్ లతాశ్రీ శ్రీశైలం గౌడ్ దంపతులను దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా గ్రంధాలయ కమిటీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన క్యూసెట్ శ్రీనివాసు ను కూడా సన్మానించారు. అనంతరం అన్నారం గ్రామానికి చెందిన శ్రీజ, వెంకటరమణ గౌడ్ దంపతులు దేవాలయ ఆవరణలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గూదే వసంతరావు, అన్నారం రఘు గౌడ్, సతీష్, శ్రీనివాసరావు, రఘునందన్ రెడ్డి, కిషన్ నాయక్, రాఘవేందర్, నారాయణ, వీర్లపల్లి కృష్ణయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి, కృష్ణ చారి, శంకరయ్య యాదవ్, వీఆర్వో బచ్చన్న, యాదగిరి, పి.ప్రవీణ్ గౌడ్, పద్మా వెంకటేష్, గోరియా నాయక్, కొత్త సత్తయ్య గౌడ్, శ్రీనివాస్, రమేష్, సుధాకర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, రవీందర్, మాజీ వార్డు సభ్యులు సింగపాగ లక్ష్మయ్య, భజన భక్త బృందం, మహిళలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మలిపెద్ది శ్రీనివాస్ గుప్తాను సన్మానించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి



**షాద్ నగర్, జనవరి 25(నీలగిరి ఎక్స్ ప్రెస్)** షాద్ నగర్ నియోజకవర్గం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గా మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ఎన్నికైన సందర్భంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మలిపెద్ది శ్రీనివాస్ గుప్తని సన్మానించడం జరిగింది. అలాగే ఆర్యవైశ్య సంఘ సభ్యులు ఎంసాని శ్రీనివాస్, పెద్ది రామ్ మోహన్, గందె శంకర్, పోల శశిధర్, దండు రామ్ మోహన్, పెండ్యాల జగదీశ్వర్, వాడకట్టు విజయ్ కుమార్, గజల ప్రవీణ్,దండు నవీన్, గుంత సత్యనారాయణని సన్మానించి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్య సంఘానికి బిజెపి పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్, మోహన్ సింగ్, మల్ చలం మురళి, బిజెపి పట్టణ అధ్యక్షులు హరిభూషణ్ పటేల్, ఋషికేష్, వంశీకృష్ణ, గజల ప్రవీణ్,బాల్ రెడ్డి, కుడుముల బాల్ రాజ్, జంబుల నర్సింహ్మా, రంగన్న గౌడ్,అనేమోని కృష్ణ, రాజు నాయక్, తదితరులు ఉన్నారు..

# లాడ్జి లో జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీ ఛేదించిన షాద్ నగర్ పోలీసులు





**షాద్ నగర్, జనవరి 25 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)** షాద్ నగర్ లోని శ్రీ సంగమేశ్వర లాడ్జి లో జరిగిన మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించినట్లు పోలీసులు తెలిపారు. మృతురాలు పిట్టల శివనీల, ఆమెతో సహజీవనం చేస్తున్న నిందితుడు ఆంధీ దేవదాస్ తో కలిసి ఉంటూ, పెండ్లి చేసుకోవాలని డిమాండ్ చేయడంతో, నిందితుడు ఆమెను లాడ్జి కి పిలిపించి హత్య చేశాడు. పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి, మృతురాలికి సంబంధించిన బంగారు చెవి కమ్మలు, కాళ్ళ పట్టీలు, ద్విచక్ర వాహనం మరియు సెల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఫిర్యాది వివరాల ప్రకారం, మృతురాలు పిట్టల శివనీల 20.01.2025 నాడు షాద్ నగర్ లోని శ్రీ సంగమేశ్వర లాడ్జి లోని రూమ్ 202 లో హత్యకు గురైంది. నిందితుడు ఆమెను పెండ్లి చేసుకుంటానని మాయ మాటలు చెప్పి, లాడ్జి కి పిలిపించి హత్య చేశాడు. నిందితుడు బంగారు చెవి కమ్మలు, కాళ్ళ పట్టీలు, ద్విచక్ర వాహనం మరియు సెల్ ఫోన్ దొంగిలించి పారిపోయాడు. ముద్దాయి అంద్రి దేవదాసు 2012 లో వివాహం చేసుకొని, సంసార విషయంలో మనస్పర్ధలు వచ్చి భార్య పిల్లలతో విడిపోయాడు. ఆ తర్వాత జూనియర్ లైన్మెన్ గా పనిచేస్తూ, మరో మహిళతో సహజీవనం చేసి హత్య చేశాడు. ఈ కేసులో అరెస్టు అయి జైలుకు వెళ్లాడు. 2023 డిసెంబర్ నెలలో మరో మహిళతో శారీరక సంబంధం పెట్టుకుని, ఆమె భర్త రమేశ్ పై హత్యప్రయత్నం చేశాడు. ఈ కేసులో కూడా అరెస్టు అయి జైలుకు వెళ్లాడు. ఐసును ఛేదించిన పోలీసులు, సైబరాబాద్ కమిషనర్ ఆఫ్ పోలీసు అవినాష్ మహంతి ఐపీఎస్, డీసీపీ శంషాబాద్ బి. రాజేశ్, ఏడీసీపీ శంషాబాద్ కె. రామ్ కుమార్, ఏసీపీ షాద్ నగర్ ఎన్.సీ.హెచ్. రంగస్వామి, ఇన్స్పెక్టర్ పి. విజయ్ కుమార్, ఎస్.ఐ. కె. బల రామ్ మరియు పోలీసు సిబ్బంది సహకారంతో నిందితుడిని పట్టుకున్నారు. ఈ కేసు ఛేదనలో కృతజ్ఞతలు తెలియజేసిన షాద్ నగర్ పోలీసు అధికారులకు అభినందనలు తెలిపారు.


## బాలయ్య అన్‌స్టాపబుల్: నారా లోకేష్



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)** పద్మ భూషణ్ అవార్డు అందుకున్న నందమూరి బాలకృష్ణ గారికి అభినందనలు తెలుపుతూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ, "చరిత్ర సృష్టించాలన్నా, చరిత్ర తిరగరాయాలన్నా అది బాలయ్యకే సాధ్యం. 50 ఇయర్స్ ఇన్ ఇండస్ట్రీ, సినిమా, సేవా కార్యక్రమాలు, టెలివిజన్ షోస్, పాలిటిక్స్ ప్రతి అంశంలోనూ నంబర్ 1 స్థాయిలో నిలిచిన బాలయ్య గారు," అని అన్నారు. 1974లో 'తాతమ్మ కల' తో ప్రారంభమైన బాలయ్య సినీ ప్రయాణం, 'డాకు మహారాజ్' వరకూ కొనసాగుతోందని, అందరికీ వయసు పెరుగుతుంటే, బాలయ్య గారికి క్రేజ్ పెరుగుతుందని తెలిపారు. ఇప్పటికి 109 సినిమాల్లో హీరోగా చేయగా, 1000 రోజులు ఆడిన సినిమాలు కూడా ఉన్నాయని చెప్పారు. ఒక జానర్ లో కాదు, అన్ని జానర్స్ లో సక్సెస్ సాధించి తనదైన ముద్ర వేసిన కథానాయకుడు మన బాలయ్య అన్నారు పౌరాణికం, జానపదం, చారిత్రకం, ఆధ్యాత్మికం, సోషియో ఫాంటసీ, బయోపిక్, సైన్స్ ఫిక్షన్ వంటి అన్ని పాత్రలలో బాలయ్య కే సాధ్యమని, గౌతమీ పుత్రశాతకర్ణిగా మీసం మెలేసినా, అఖండగా గర్జించినా బాలయ్యే అని కొనియాడారు. నందమూరి బాలకృష్ణ గారు నిర్మాతల హీరో, దర్శకుల హీరో, అభిమానుల హీరో అని, తన సినిమాలే కాదు, సినిమా పరిశ్రమ కూడా బాగుండాలని భావించే నిజమైన హీరో అని అన్నారు. పద్మ భూషణ్ అవార్డుతో బాలయ్య గారు మరో మెట్టు ఎక్కారని, కంగ్రాట్స్ బాల మావయ్యా!" అని నారా లోకేష్ తెలిపారు.

# శీతాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించాలి

**: డాక్టర్ వాసా సింధుజ**



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):** 'శీతాకాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, రోగనిరోధక శక్తిని పెంచుకోవడం, నివారణ చర్యలను ప్రాక్టీస్ చేయడం చాలా ముఖ్యం," అని డాక్టర్ వాసా సింధుజ అన్నారు. "వ్యక్తిగత పరిశుభ్రతలో భాగంగా, క్రమం తప్పకుండా చేతులు కడుక్కోవడం, ముఖాన్ని తాకకుండా ఉండటం, హ్యాండ్ శానిటైజర్‌ను ఉపయోగించడం అవసరం. కనీసం 20 సెకన్ల పాటు సబ్బు మరియు నీటితో చేతులు కడగాలి. కనీసం 60% ఆల్కహాల్ ఉన్న శానిటైజర్‌ను ఉపయోగించాలి. కళ్ళు, ముక్కు, నోటిని తాకకుండా ఉండటం ముఖ్యమని" డాక్టర్ వాసా సింధుజ అన్నారు. 'రోగనిరోధక శక్తిని పెంచుకోవడం కోసం పుష్కలంగా నీరు త్రాగాలి. పండ్లు, కూరగాయలు, గింజలు మరియు విత్తనాలు వంటి రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాలను చేర్చాలి. విటమిన్ సి అధికంగా ఉండే ఆహారాలు (నారింజ, కివి, బెర్రీలు) మరియు జింక్ అధికంగా ఉండే ఆహారాలు (గింజలు, బీన్స్) ముఖ్యంగా సహాయపడతాయి. ప్రతి రాత్రి 7–9 గంటల నిద్రను లక్ష్యంగా పెట్టుకుని తగినంత నిద్ర పొందడం కూడా అవసరమని" ఆమె పేర్కొన్నారు. 'చలి నుండి రక్షణ కోసం లేయర్లలో వెచ్చని దుస్తులను ధరించాలి. తడి దుస్తులను తక్షణమే ఆరబెట్టాలి. ఇంట్లో తేమను నిర్వహించడానికి హ్యూమిడిఫైయర్‌ను ఉపయోగించడం మంచిదని" డాక్టర్ సింధుజ చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా, రద్దీగా ఉండే ప్రదేశాలను దూరంగా ఉండాలి. అధిక ప్రమాదం ఉన్న ప్రాంతాల్లో మాస్క్ ధరించాలి. అనారోగ్యంగా ఉంటే ఇంట్లోనే విశ్రాంతి తీసుకోవాలి. ఇంటి గాలిని శుభ్రంగా ఉంచడానికి క్రమానుగతంగా కిటికీలను తెరచి ఉంచడం లేదా ఎయిర్ ప్యూరిఫైయర్‌లను ఉపయోగించడం మంచిదని" డాక్టర్ వాసా సింధుజ సూచించారు. ఈ చర్యలు మీ వైరల్ ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గించడంలో మరియు శీతాకాలంలో ఆరోగ్యంగా ఉండడంలో సహాయపడతాయి" అని డాక్టర్ వాసా సింధుజ అన్నారు.

## కిన్నెర ఎల్లమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన జూపల్లి భాస్కర్ రావు




**చార కొండ, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)** చారకొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కిన్నెర ఎల్లమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరపున వెల్దండ సింగల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. జూపల్లి భాస్కరరావు మానవతావృతంతో స్పందించి, కిన్నెర ఎల్లమ్మ కుటుంబానికి పది వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బి. కొండల్, పి. అల్లాడి రవి, పీ. శ్రీను, జె. శ్రీను, గోలి లక్ష్మారెడ్డి, వెంకటేష్, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్ల అభివృద్ధి పనులు ప్రారంభం

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 25**

మహబూబాబాద్ మున్సిపాలిటీ 22 మరియు 36వ వార్డుల్లో 6 చోట్ల ఎంపీ ల్యాండ్స్ ద్వారా రూ.ఎం 26 లక్షలతో సీసీ రోడ్లు అభివృద్ధి పనులను టెంకాయ కొట్టి ప్రారంభించిన మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ పోరిక బలరాం నాయక్ ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ బి.అజయ్ సారథి రెడ్డి,సీపీఐ జిల్లా కార్యదర్శి బి.విజయ్ సారథి,ఓబీసీ రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్,మహబూబాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మధన్ లాల్ లోయా,పెరుగు కుమార్,జూలకంటి సీతారాం రెడ్డి,గుగులోత్ వంశీ నాయక్,మాలోత్ అరుణ్ నాయక్,సిద్దు నాయక్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు...



# నిరుపేద విద్యార్థికి ఉప్పల వెంకటేష్ ఆర్థిక సాయం



**కల్వకుర్తి, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
కల్వకుర్తి పట్టణంలో నివాసముంటున్న కేరళ రాష్ట్రానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన జూన్ జాన్సన్ చదువుపై ఆసక్తితో ఎయిర్ ఫోర్సు చదవాలని కోరికతో ఆర్థిక స్తోమత లేకపోవడంతో మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, చారిస్ ట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ను సంప్రదించారు. ఉప్పల వెంకటేష్ స్పందించి, జూన్ జాన్సన్ అనే అమ్మాయి విద్య కోసం 20 వేల రూపాయల ఆర్థిక సాయం చేశారు. ఈ సందర్భంగా అమ్మాయి కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్ కు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎరుకల షెడ్యూల్ ట్రైబ్స్ క్యాలెండర్ ఆవిష్కరణ



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం, రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి తో కలసి ఎరుకల షెడ్యూల్ ట్రైబ్స్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం హైదరాబాద్ లో ఘనంగా నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరి ప్రీతం మాట్లాడుతూ, "ఎరుకల షెడ్యూల్ ట్రైబ్స్ కోసం ప్రత్యేక క్యాలెండర్ ఆవిష్కరణ గర్వకారణం. ఇది వారి సంస్కృతి, పండుగలు, ఆదికళల ప్రముఖతను చాటిస్తుంది" అన్నారు. వేం నరేందర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ, "ఎరుకల షెడ్యూల్ ట్రైబ్స్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ క్యాలెండర్ వారికి మరింత ఉత్సాహాన్ని తీసుకువస్తుందని" తెలిపారు. కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, ఎరుకల షెడ్యూల్ ట్రైబ్స్ ప్రతినిధులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# చుక్కాపూర్ గ్రామానికి నిధుల మంజూరు కోరుతూ వినతిపత్రం



**తలకొండపల్లి, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
: తలకొండపల్లి మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామానికి నిధులు మంజూరు చేయాలని స్థానిక నాయకులు చంద్రకుమార్ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి వినతిపత్రం అందజేశారు. ఈ వినతిపత్రంలో లక్ష లీటర్ల వాటర్ ట్యాంకు, బీటీ రోడ్ మరియు చుక్కాపూర్ నుంచి చెన్నారం గ్రామానికి వెళ్లే రోడ్డులో కల్వర్టు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి స్పందిస్తూ, ప్రతిపాదిత అభివృద్ధి పనుల కోసం నిధుల మంజూరుపై తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని చంద్రకుమార్ తెలియజేశారు.

# తిమ్మాపూరం గ్రామంలో ఆర్డీవో కృష్ణారెడ్డి ఆకస్మిక పర్యటన



**ఆలేరు ఆర్సీ, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపూరం గ్రామంలో ఆదివారం రోజు ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ప్రోసిడింగ్కాఫీలు పంపిణీ కార్యక్రమానికి స్థలాన్ని పరిశీలించిన ఆర్డీవో కృష్ణారెడ్డి, ఎంఎస్ఓ రాజారామ్, ఎంపిడిఓ రాములునాయక్, తహశీల్దార్ రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ ఫసీయోద్దీన్, ఎంపిఓ లోకేశ్వర్ రెడ్డి,ఏపీఓ రమేష్ గౌడ్,ఎఎస్ఐ, పోలీసు సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ టీఏ డి శ్రీశైలం గౌడ్, ఏఫ్ఏ రవిందర్ రెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది కోల మచ్చగిరి గౌడ్, డి రాజశేఖర్,వి రాములమ్మ,కె మల్లయ్య గౌడ్, బి బిక్షపతి,తదితర అధికారులు ఉన్నారు.

# ఘనంగా ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత జన్మదిన వేడుకలు





**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత జన్మదిన వేడుకలు ఆకుల రమాకాంత్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని అరణ్యభవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కౌండిన్య సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. కార్యక్రమంలో కల్వ సుజాతను ఘనంగా సన్మానించి, ఆమె ఆర్యవైశ్య సమాజానికి అందిస్తున్న సేవలను ప్రశంసించారు. ఆమె నాయకత్వంలో కార్పొరేషన్ చేస్తున్న అభివృద్ధి పనులను ముఖ్య అతిథులు గుర్తుచేశారు. సమాజ సేవ, పేదల పక్షపాత సేవలో ఆమె చేసిన కృషిని అందరూ కొనియాడారు.
కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు ఆకుల రమాకాంత్, బోగ్గరపు వరుణ్‌చంద్ర, డాక్టర్ కండె నిశాంక్, ఉప్పల శివ, సంతోష్, శ్యామ్, ఊరే శ్రీనివాస్, విశ్వేశ్, జిన్నం శ్రీను, బండమిది నాగరాజు తదితర ఆర్యవైశ్య కౌండిన్య సభ్యులు కల్వ సుజాతకు శుభాకాంక్షలు తెలిపారు. సభలో పలువురు ప్రసంగిస్తూ, "కల్వ సుజాత గారి నాయకత్వం వల్ల ఆర్యవైశ్య సమాజానికి అమూల్యమైన సేవలు అందుతున్నాయి. పేదలకు ఆర్థిక సాయం, వైద్య సహాయం వంటి సామాజిక కార్యక్రమాల్లో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమైనది" అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం తరఫున పేద విద్యార్థుల కోసం ఆర్థిక సాయం, వైద్య సేవల కోసం విరాళాలు ఇవ్వడం వంటి సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టారు. సాంప్రదాయ పద్ధతిలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం మరింత ఉత్సాహంగా సాగింది. ఆర్యవైశ్య కుటుంబ సభ్యుల ఐక్యత, సామాజిక సేవా తత్వం ఈ వేడుకలో ప్రతిఫలించింది. కల్వ సుజాత మాట్లాడుతూ, "సమాజం కోసం చేస్తున్న ప్రతి చిన్న కృషి వెనుక మీ అందరి సహకారం ఉంది. ఈ ప్రేమాభిమానాలతో మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతాను. ఆర్యవైశ్య సమాజ అభివృద్ధికి మీరందరూ అండగా ఉంటారని నమ్ముతున్నాను" అని పేర్కొన్నారు.

# తలకొండపల్లిలో ఘనంగా జాతీయ ఓటర్ దినోత్సవం

**తలకొండపల్లి, జనవరి 25 (నీలగిరి ఎక్స్ప్రెస్**
: తలకొండపల్లి మండల కేంద్రంలో జాతీయ ఓటర్ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది. ఈవెంట్లను ఎన్నికల కమిషన్ (ఎలక్షన్ కమిషన్) 1950లో స్థాపించబడిన సందర్భంగా 75 ఏళ్లు పూర్తి చేసుకొని, 76వ అడుగుపెడుతున్న సందర్భంగా నిర్వహించారు.
కార్యక్రమంలో మండల అధికారులు, ఎమ్మార్వో, ఎంపీడీవో, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, "ప్రజాస్వామ్యంలో ఓటు ఒక శక్తివంతమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు గురించి తెలుసుకొని, దేశ అభివృద్ధికి తోడ్పడేలా తమ ఓటును వినియోగించుకోవాలి" అని పేర్కొన్నారు.
కార్యక్రమంలో నాయకులు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ముఖ్యమని, ప్రజలు తమకు నచ్చిన నాయకుడిని ఓటు ద్వారా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరుగా ఉండటం మన విధి మాత్రమే కాకుండా, అది మన హక్కు అని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర కిసాన్



సెల్ నాయకులు మోహన్ రెడ్డి, ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, నరసింహారెడ్డి, బోళ్ల యాదగిరి, యూత్ కాంగ్రెస్ నాయకులు జూలపల్లి శీను, నూకం శేఖర్, వివిధ పార్టీల నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నూతన ఓటర్లను ప్రోత్సహిస్తూ ప్రత్యేక ర్యాలీ నిర్వహించారు. అలాగే, ఓటు హక్కు పై అవగాహన పెంచేందుకు మానవహారం (హ్యూమన్ చైన్) ఏర్పాటు చేశారు.

# మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి చెయ్యాలని మంత్రి ఉత్తమ్ కి అగ్రికల్చర్ కమిషన్ వినతి పత్రం

**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రాష్ట్ర వ్యవసాయ మరియు రైతు సంక్షేమ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి, కమిషన్ సభ్యులు కేవిఎన్ రెడ్డి, భవాని రెడ్డి, గడుగు గంగాధర్, చెవిటి వెంకన్న యాదవ్ మైనర్ ఇరిగేషన్ అభివృద్ధి కోసం వినతి పత్రం అందజేశారు.
వివరాల్లోకి వెళితే, మైనర్ ఇరిగేషన్‌ను మేజర్ ఇరిగేషన్ నుండి విడదీసి, మైనర్ ఇరిగేషన్ శాఖను ప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని, మరియు స్థానిక రైతులతో నీటి సంఘాలు ఏర్పాటు చేయాలని కోరారు.
గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో మైనర్ ఇరిగేషన్‌ను మేజర్‌తో కలపడం వల్ల గ్రామాల్లో చెరువులను ఆక్రమణకు గురి చేశారని, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాకు పాల్పడుతున్నారని తెలిపారు.
అగ్రికల్చర్ ఫార్మర్ వెల్ ఫెయిర్ కమిషన్ ఏర్పడిన తర్వాత గ్రామాల్లోని చెరువుల నిర్వహణ, భూగర్భ జలాలు పెరిగే విధంగా యాసంగి పల్లెల్లో కూడా బోర్ల ద్వారా వ్యవసాయం చేసుకునే అవకాశం కల్పించాలన్నారు.
**వినతి పత్రంలో పేర్కొన్న ముఖ్య అంశాలు:**
మైనర్ ఇరిగేషన్‌ను మేజర్ నుండి విడగొట్టి, నీటి



సంఘాలను ఏర్పాటు చేసి, స్థానిక రైతులకు అప్పగించాలి.
2025 సంవత్సరాన్ని మైనర్ ఇరిగేషన్ ఇయర్‌గా ప్రకటించి, నిధులు కేటాయించాలి.
అన్ని చెరువులకు ఎఫ్టిఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్) గుర్తించి, బౌండరీస్ ఏర్పాటు చేయాలి.
వర్షపు నీళ్ళు చెరువుల్లోకి చేరేలా కాచ్మెంట్ ఏరియాలో ఏ విధమైన అడ్డుకట్టలు లేకుండా చూడాలి.
కర్ణాటక రాష్ట్రంలో చేపట్టిన విధానాన్ని అనుసరించి, తెలంగాణలోనూ చెరువుల విధానాన్ని బలోపేతం చేయాలి.
రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఈ వినతిని స్వీకరించి, త్వరలో నీటి సంఘాలను ఏర్పాటు చేయాలని అధికారిక ప్రకటన చేస్తామని హామీ ఇచ్చారు.

# వెల్దండలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు





**వెల్దండ, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్):**
వెల్దండ మండల కేంద్రంలో జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు ఉత్సాహంగా జరిగాయి. గవర్నమెంట్ కాలేజీ, మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ స్కూల్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రతి ఒక్కరికి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. విద్యార్థులు ర్యాలీలో పాల్గొని, మానవహారం గా ఏర్పడి ప్రతిజ్ఞ చేశారు. వెల్దండ మండల ఎమ్మార్వో కార్తీక్ కుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించబడ్డాయి.



ఈ సందర్భంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా ఈ హక్కును కల్పించారని ఎమ్మార్వో వివరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి నిరంతరం కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని ఈ సందర్భంగా కొనియాడారు. కార్యక్రమంలో వెల్దండ మండల అధికారులు, గవర్నమెంట్ కాలేజీ ప్రిన్సిపల్ గోపాల్ రావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ శ్రీధర్, వెల్దండ మాజీ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి, సింగల్ వీడో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్, తిరుపతి రెడ్డి, మట్ట భరత్ తదితరులు పాల్గొన్నారు.

## తాజ్‌మహల్ ప్రేమికులకు శుభవార్త

ఎంట్రీ ఫీజు లేకుండానే ఉచిత ప్రవేశం



**న్యూఢిల్లీ,జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పేమ సౌధం తాజ్ మహల్‌ను వీక్షించాలనుకునే పర్యాటకులకు గుడ్‌న్యూస్. వరుసగా మూడురోజుల పాటు ఎలాంటి ఎంట్రీ ఫీజు చెల్లించకుండానే ఉచితంగానే ప్రవేశం కల్పించనున్నారు. మొఘల్ చక్రవర్తి షాజహాన్ 370వ ఉర్సు సందర్భంగా ఈ అవకాశం కల్పిస్తున్నారు. జనవరి 26 నుంచి 28 వరకు మూడురోజుల పాటు ఉర్సు జరుగనున్నది. ఈ సందర్భంగా పర్యాటకులకు ఉచితంగా తాజ్ మహల్ అందాలను వీక్షించే అవకాశం కల్పించారు. ఏటా షాజహాన్ వర్ధంతి సందర్భంగా ఉర్సు నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ క్రమంలో మూడురోజుల పాటు పర్యాటకులు తాజ్ అందాలను చూసి అనుభూతి చెందే అవకాశం దక్కనున్నది. అదే సమయంలో సందర్శకులు షాజహాన్‌తో పాటు ముంతాజ్ ఒరిజినల్ సమాధులను చూసేందుకు వీలుంటుంది. ఇతర సమయాల్లో సందర్శకులకు ఈ అవకాశం ఉండదు. ఉర్సు సమయంలోనే ప్రత్యేకంగా అండర్‌గ్రౌండ్ ద్వారాలను తెరుస్తారు. ఈ సమయంలోనే పర్యాటకులకు షాజహాన్, ముంతాజ్‌ల సమాధులను చూసే అవకాశం వస్తుంది. ఉర్సు తొలిరోజు సమాధులను శుద్ధి చేసి ప్రార్థనలు చేస్తారు. రెండోరోజు సుగంధ ద్రవ్య పరిమిళాల వేడుకలు జరుపుతారు. అలాగే ఖవ్వాలీ జరుగుతుంది. 28న ఖురానా?్వనీ, ఖుల్ కార్యక్రమాలు నిర్వహించి చాదర్‌ను అలంకరిస్తారు. మొదటి చాదర్‌ను ఉర్సు కమిటీ అందజేస్తుంది.

## నేడు మందు, మాంసం దుకాణాలు బంద్



**వరంగల్,జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని తెలుగు రాష్ట్రాల్లో ఆదివారం వైన్ షాపులు, మాంసం దుకాణాలు బంద్ కానున్నాయి. శనివారం రాత్రి నుంచి ఎలాంటి జంతువులను వధించరాదని, అన్ని చికెన్, మటన్, చేపల మార్కెట్లు రేపు మూసివేయాలని అధికారులు సూచించారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. చాలా పట్టణాల్లో ఇవే తరహా ఆదేశాలు జారీ అయ్యాయి.

## వ్యాపారులు చేస్తున్నప్పుడు ఐటీ దాడులు సహజమే

-18 ఏళ్ల తరువాత తమ సంస్థపై దాడులు
-దాడులపై అబద్ధపు ప్రచారాలు మాత్రం చేయకండి
-కార్యాలయాల్లో రూ.20లక్షల లోపే నగదు : దిల్‌రాజ్



**హైదరాబాద్‌జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
టాలీవుడ్ ప్రముఖ నిర్మాత దిల్ రాజు నివాసంలో, ఆఫీసుల్లో నాలుగు రోజుల పాటు ఐటీ రెయిడ్స్ జరిగిన విషయం తెలిసిందే. ఈ దాడులపై నిర్మాత దిల్ రాజు శనివారం మీడియాతో మాట్లాడారు. వ్యాపారాలు చేస్తున్నప్పుడు ఐటీ రెయిడ్స్ జరగడం సాధారణమేనని వివరణ ఇచ్చారు. తనతో పాటు సినీ, వ్యాపార ప్రముఖులపైనా సోదాలు జరిగాయని దిల్ రాజు గుర్తుచేశారు. తమ సంస్థలపై 18 ఏళ్ల తర్వాత ఇప్పుడు రెయిడ్స్ జరిగాయని వివరించారు. ఆదాయపన్ను శాఖ వారు రొటీన్ గా రెయిడ్స్ జరుపుతుంటారని చెప్పారు. తమ సంస్థలకు సంబంధించిన అకౌంట్స్ బుక్స్ చూసి ఐటీ అధికారులే ఆశ్చర్యపోయారని, అకౌంట్స్ అన్నీ క్లియర్ గా ఉన్నాయని చెప్పారన్నారు. అధికారులు వచ్చినపుడు తన ఇంట్లో, ఆఫీసుల్లో మొత్తం రూ.20 లక్షల లోపు నగదు ఉందని చెప్పారు. ఐటీ దాడులు జరుగుతున్నపుడు ఇంట్లో నుంచి ఎవరినీ బయటకు వెళ్లనివ్వరని గుర్తుచేశారు. తన నివాసంపై, ఆఫీసులో జరిగిన ఐటీ దాడుల విషయంలో పుకార్లు ప్రచారం చేయొద్దని మీడియాకు దిల్ రాజు విజ్ఞప్తి చేశారు. ఐటీ దాడులతో తన తల్లికి గుండెపోటు వచ్చిందని ప్రచారం జరిగిందని మీడియాలో ప్రసారం చేశారని విమర్శించారు. తన తల్లి వయసు 81 ఏళ్లని, ఈ నెల 19న (ఐటీ సోదాలు జరుగుతున్న రోజు) ఊపిరితిత్తుల ఇన్ ఫెక్షన్ కారణంగా అస్వస్థతకు గురయ్యారని చెప్పారు. ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకుని ప్రస్తుతం ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్నారని తెలిపారు.

## పొట్టి శ్రీరాములు గౌరవ రక్షణ కోసం బోనాల శ్రీనివాస్ ఆమరణ దీక్ష



**హైదరాబాద్, జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
పొట్టి శ్రీరాములు గౌరవాన్ని కాపాడడం కోసం ప్రజా ఏక్తా పార్టీ అధ్యక్షుడు బోనాల శ్రీనివాస్ ఆమరణ నిరాహార దీక్షకు దిగనున్నట్లు ప్రకటించారు. తెలుగు యూనివర్సిటీకి అమరచి ఉన్న పొట్టి శ్రీరాములు పేరు తొలగింపు నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, ఈ ఉదయం పార్టీ జాతీయ కార్యాలయంలో ఆయన దీక్షకు కూర్చున్నారు.
బోనాల శ్రీనివాస్ మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం తన ప్రాణాలను అర్పించారు. తెలుగు ప్రజల గౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఆయనకు ఇలాంటి అన్యాయం జరుగుతుందనడం దురదృష్టకరం. ఇది తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడం అని పేర్కొన్నారు. శ్రీనివాస్ దీక్షకు అన్ని వర్గాల ప్రజల నుంచి విశేష మద్దతు లభిస్తోంది. పలు రాజకీయ పార్టీల నేతలు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి సంఘాలు దీక్షకు మద్దతు ప్రకటించాయి. తెలుగు యూనివర్సిటీ పేరు పొట్టి శ్రీరాములు పేరుతోనే కొనసాగాలి. తెలుగు సంస్కృతి, గౌరవానికి ఇది గుర్తింపు అని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. తెలుగు యూనివర్సిటీకి పొట్టి శ్రీరాములు పేరు తొలగించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై బోనాల శ్రీనివాస్ తీవ్రంగా మండిపడ్డారు. ఇది ప్రభుత్వ పాలన వైఫల్యానికి నిదర్శనం. తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి, లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తాం అని హెచ్చరించారు.
బోనాల శ్రీనివాస్ దీక్ష ప్రారంభ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక నాయకులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు, రాజకీయ నేతలు పాల్గొన్నారు. సామాజిక న్యాయం కోసం పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది అంటూ వారు శ్రీనివాస్ ప్రయత్నాన్ని ప్రశంసించారు.

## కుంభమేళాలో సన్యాసం తీసుకున్న నటి



**న్యూఢిల్లీ,జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
అలహాబాద్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మాజీ నటి మమతా కులకర్ణి సన్యాసం తీసుకుంది. జనవరి 24న మహాకుంభమేళాకు వెళ్లిన ఆమె మహామండలేశ్వర్ గా మారుతున్నట్లు ప్రకటించింది. తన జీవితం దేవుడికి అంకితం ఇస్తూ.. ఇక నుంచి ఆధ్యాత్మిక బాటలో ప్రయాణించాలి అనుకుంటున్నా అంటూ చెప్పుకోచ్చింది. ఈ సందర్భంగా తన పేరును శ్రీ యామై మమత నందగిరిగా మార్చుకుంది. బాలీవుడ్‌తో పాటు టాలీవుడ్‌లో ఒకప్పుడు అగ్రతారగా వెలుగు వెలిగింది మమత కులకర్ణి. తాను నటించిన కరణ్ అర్జున్, క్రాంతివీర్, సబ్‌సే బడా ఖిలాడి, కిస్మత్, నజీబ్ సూపర్ హిట్ కావడంతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకుంది. తెలుగులో కూడా ప్రేమ శిఖరంతో పాటు మోహన్ బాబు హీరోగా వచ్చిన దొంగా పోలీస్ చిత్రంలో నటించింది ఈ భామ. అయితే సడన్‌గా తాను నటనకు గుడ్ బై చెబుతున్నట్లు ప్రకటించి అందరిని షాక్‌కి గురిచేసింది. ఇక 20 ఏండ్ల క్రితం నటనను వదిలేసి విదేశాల్లో వెళ్లి స్థిరపడింది మమత.. తాజాగా మహకుంభమేళలో కనపడడం.. సన్యాసం తీసుకోవడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారాయి.

## అదనపు న్యాయమూర్తులుగా నలుగురు జడ్జిలు ప్రమాణస్వీకారం

**హైదరాబాద్,జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
తెలంగాణ హైకోర్టుకు కొత్తగా నియమితులైన నలుగురు అదనపు న్యాయమూర్తులు ప్రమాణస్వీకారం చేశారు. జస్టిస్ రేణుకా యారా, జస్టిస్ నందికొండ నర్సింగ్‌రావు, జస్టిస్ ఇ.తిరుమలదేవి, జస్టిస్ బి.ఆర్.మధుసూదన్‌రావుతో హైకోర్టు సీజే జస్టిస్ సుజయ్ పాల్ ప్రమాణం చేయించారు. ఇంతకుముందు రేణుక యారా సిటీ సివిల్ కోర్టు చీఫ్ జడ్జిగా, నందికొండ నర్సింగ్‌రావు సిటీ స్మాల్ కాజెస్ కోర్టు చీఫ్ జడ్జిగా, ఇ.తిరుమలాదేవి హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్, విజిలెన్స్ రిజిస్ట్రార్‌గా, బి.ఆర్.మధుసూదన్‌రావు హైకోర్టు రిజిస్ట్రార్(పరిపాలన)గా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో మరో మలుపు

-త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాప్



**హైదరాబాద్,జనవరి 25 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు. త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఫోన్ ట్యాపింగ్ అయినట్లు పోలీసులు గుర్తించారు. 2023 నవంబర్ నుంచి 15 రోజుల పాటు ఆయన ఫోన్‌ను ట్యాప్ చేసినట్లు సమాచారం. ఈ వ్యవహారంలో గవర్నర్ పీఏ నర్సింహ స్టేట్మెంట్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు రికార్డు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తన ఫోన్ ట్యాపింగ్ అయిందని ఇంద్రసేనారెడ్డి ఇప్పటికే చెప్పిన విషయం తెలిసిందే. దర్యాప్తులో భాగంగా ఆయన పీఏ స్టేట్మెంట్‌ను పోలీసులు రికార్డ్ చేశారు.ప్రతిపక్ష నేతలు, ప్రజా సంఘాల నేతలే టార్గెగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడిందని, ఇందులో నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్ రావు కీలకంగా వ్యవహరించారని మాజీ డీఎస్పీ దుగ్యాల ప్రణీత్ రావు విచారణలో గుట్టు బయట పెట్టిన సంగతి తెలిసిందే. దీంతో ప్రభాకర్?రావును ఈ కేసులో ప్రధాన నిందితుడి(ఏ1)గా పోలీసులు చేర్చారు. ఫోన్ ట్యాపింగ్ జరిగిన విధానాన్ని విచారణలో దర్యాప్తు అధికారులకు ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న వెల్లడించారు. నాడు ఇంటెలిజెన్స్ చీఫ్?గా ఉన్న ప్రభాకర్ రావు ఆదేశాల మేరకే ఫోన్ ట్యాపింగ్ చేసినట్టు ఒప్పుకున్నారు. నాటి ప్రభుత్వ పెద్దలు, ప్రభాకర్ రావు నుంచి అందిన ఫోన్? నంబర్ల ఆధారంగా ట్యాపింగ్ చేసేవాళ్లమని తెలిపారు. వందల సంఖ్యలో ఫోన్ నంబర్స్ అందేవని చెప్పారు. అప్పటి ప్రతిపక్ష నేత రేవంత్ రెడ్డి, ఆయన కుటుంబ సభ్యుల ఇండ్ల పరిసరాల్లో ట్యాపింగ్ సెంటర్స్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ ద్వారా సేకరించిన సమాచారాన్ని ప్రభాకర్‌రావుకు అందించేవాళ్లమని తెలిపారు. అసెంబ్లీ ఫలితాలు వెలువడిన వెంటనే ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకు ట్యాపింగ్ డివైజ్?లు, హార్డ్ డిస్క్?లను ధ్వంసం చేసినట్లు ఈ ముగ్గురూ విచారణలో అంగీకరించినట్టు పోలీసులు ఇప్పటికే పేర్కొన్నారు.

# బిజినెస్

## రిపబ్లిక్ డే డిస్కౌంట్.. రిలయన్స్ డిజిటల్‌లో రూ.67,499లకే మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా..!

గతేడాది మోటరోలా తన మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను గతేడాది భారత్ మార్కెట్‌లో ఆవిష్కరించింది. రిపబ్లిక్ డే సెలబ్రేషన్స్ నేపథ్యంలో విక్రయాలను ప్రోత్సహించడానికి వీలుగా ఈ మోటరోలా ఫోల్డబుల్ స్మార్ట్ ఫోన్ ధరపై భారీ డిస్కౌంట్ అందిస్తోంది. 12జీబీ ర్యామ్‌తోపాటు క్వాల్ కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన్3 ప్రాసెసర్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా లాంచింగ్ ధర రూ.99,999. కాగా, ఇప్పుడు రూ.79,999లకే సొంతం చేసుకోవచ్చు.50-మెగా పిక్సెల్ డ్యుయల్ ఔటర్ కెమెరా, 32- మెగా పిక్సెల్ ఇన్నర్ కెమెరా సెటప్‌తో వస్తున్న మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్‌ను రిలయన్స్ డిజిటల్ స్టోర్లలో కొనుగోలు చేస్తే రూ.10 వేల డిస్కౌంట్ అందిస్తోంది. రిలయన్స్ డిజిటల్ ఇండియా సేల్ ఈ నెల 26తో ముగుస్తుంది. దీంతోపాటు రూ.6,999 విలువ గల మోటో బడ్స్ ం కూడా అందిస్తోంది. ఈ ఫోన్ మిడ్ నైట్ బ్లూ, స్ప్రింగ్ గ్రీన్, పీచ్ ఫజ్ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. ఐసీఐసీఐ బ్యాంకు, కోటక్ మహీంద్రా బ్యాంక్, బీవోబీ కార్డ్, ఫెడరల్ బ్యాంకు కార్డులపై రూ.2,500 వరకూ డిస్కౌంట్‌తో మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ రూ.67,499లకు సొంతం చేసుకోవచ్చు మోటరోలా రేజర్ 50 ఆల్ట్రా ఫోన్ గతేడాది జూలైలో ఆవిష్కరించారు. క్వాల్‌కామ్ స్నాప్ డ్రాగన్ 8ఎస్ జెన 3 ప్రాసెసర్ కలిగి ఉంటుంది. 12 జీబీ ర్యామ్ విత్ 512 జీబీ స్టోరేజీ వేరియంట్‌గా అందుబాటులో ఉంది.



ఈ ఫోన్ 6.9 అంగుళాల ఫుల్ హెచ్‌డీం (1080ఐ2640 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ఇన్నర్ డిస్‌ప్లే విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 4- అంగుళాల కవర్ డిస్‌ప్లే (1080ఐ1272 పిక్సెల్స్) ఎల్‌టీపీఓ పోలెడ్ ప్యానెల్ విత్ 165 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్ కలిగి ఉంటుంది.

## ఇండిగో ప్రాఫిట్ డౌన్




దేశంలో అతిపెద్ద విమానయాన సంస్థ ఇండిగో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. డిసెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.2,450 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది. అంతక్రితం ఏడాది ఇదే త్రైమాసికంలో ఆర్జించిన రూ.2,986 కోట్ల లాభంతో పోలిస్తే 18 శాతం తగ్గింది. కంపెనీ ఆదాయం రూ.20,062 కోట్ల నుంచి రూ.22,992 కోట్లకు ఎగబాకినట్లు వెల్లడించింది.

## సుజుకి ఫౌండర్ సుజుకి సహా ఏడుగురికి పద్మ పురస్కారాలు..!



భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం శనివారం పద్మ పురస్కారాలు ప్రకటించింది. వాటిలో ఎనిమిది మంది పారిశ్రామిక వేత్తలు, బ్యాంకింగ్ నిపుణులకు పద్మ పురస్కారాలు అందిస్తామని తెలిపింది. జపాన్‌కు చెందిన ప్రముఖ ఆటోమొబైల్ కంపెనీ సుజుకి వ్యవస్థాపకులు ఒసాము సుజుకి (మరణానంతరం)కి పద్మ విభూషణ్ పురస్కారాన్ని కేంద్రం ప్రకటించింది.

## యూజ్డ్ కార్లలో మారుతి స్విఫ్ట్‌దే హవా..!

కరోనా మహమ్మారి తర్వాత అవకాశం ఉన్న ప్రతి ఒక్కరూ పర్సనల్ మొబిలిటీ వైపు మొగ్గు చూపుతున్నారు. వెసులుబాటు ఉన్నవారు కొత్త కార్లు కొనుగోలు చేస్తే, ఆ అవకాశం లేని వారు యూజ్డ్ కార్లు సొంతం చేసుకుంటున్నారు. 2024 యూజ్డ్ కార్ల విక్రయాల్లో మారుతి సుజుకి స్విఫ్ట్ మొదటి స్థానంలో నిలిచింది. దేశంలోని మెట్రో పాలిటన్ నగరాలు, నాన్ మెట్రో నగరాల పరిధిలో అత్యధికంగా 'స్విఫ్ట్ కారుకు డిమాండ్ ఎక్కువగా ఉందని కార్స్24ఎస్ 'గేర్ ఆఫ్ గ్రోత్: 2024 ఇండియన్ యూజ్డ్ కార్ల మార్కెట్ నివేదిక'పేర్కొంది.మారుతి సుజుకి స్విఫ్ట్ తర్వాత హ్యుండాయ్ శాంట్రో , టాటా టియాగో ఎన్ఆర్‌జీ , మారుతి సుజుకి వ్యాగన్-ఆర్ తదితర యూజ్డ్ కార్లకు గిరాకీ బాగానే ఉంది. 2023లో 46 లక్షల



యూనిట్లు అమ్ముడైన యూజ్డ్ కార్ల మార్కెట్ 2030కల్లా 10.8 మిలియన్ యూనిట్లకు చేరుతుంది. యూజ్డ్ కార్ల మార్కెట్‌లో 2024లో మహారాష్ట్ర, కర్ణాటక, ఢిల్లీ టాప్‌లో నిలిచాయి. 2023తో పోలిస్తే గతేడాది కార్ల సేల్స్ ఐదు రెట్లు పెరిగాయి. 2023లో మాదిరిగానే 2024లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు గణనీయంగానే అమ్ముడయ్యాయి. గతేడాది మొత్తం యూజ్డ్ కార్ల విక్రయంలో ఎస్‌యూవీల వాటా 16.7 శాతంగా ఉంది. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోనూ యూజ్డ్ ఎస్‌యూవీ కార్లు ఫేవరెట్లుగానే ఉన్నాయి. యూజ్డ్ కార్ల విక్రయాల్లో మహారాష్ట్ర 16.4శాతం, ఉత్తరప్రదేశ్ 11.7శాతం, ఢిల్లీ 13.8 శాతం వాటా కలిగి ఉన్నాయి.

# స్పోర్ట్స్

## రెండో టీ20లో ఇంగ్లండ్‌పై భారత్ విజయం

చెన్నై వేదికగా ఇంగ్లాండ్‌తో ఉత్కంఠ భరితంగా సాగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. 2 వికెట్ల తేడాతో ఇంగ్లండ్‌పై భారత్ గెలుపొందింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ స్కోర్ 165/9 కాగా, భారత్ స్కోర్ 166/8. ఐదు టీ20ల సిరీస్‌లో 2-0 భారత్ ఆధిక్యం. తిలక్ వర్మ 55 బంతుల్లో 72 పరుగులు చేశారు. ఇక ఇంగ్లండ్ బ్యాటింగ్‌లో బట్లర్ 45, కార్సే 31 పరుగులు చేశారు. చెన్నైలోని చెపాక్ స్టేడియంలో శనివారం జరుగుతోన్న మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈ టార్గెట్‌ను భారత్.. 8 వికెట్లు కోల్పోయి 19.2 ఓవర్లలో ఛేదించింది.ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్ కోసం రంగంలోకి దిగిన ఇంగ్లాండ్‌కు అర్షదీప్ సింగ్ షాక్ ఇచ్చాడు. తొలి ఓవర్‌లోనే ఫిలిప్ సాల్ట్‌ను ఔట్ చేశాడు. మరో ఓపెనర్ బెన్ డకెటన్ కూడా ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. ఈ దశలో కెప్టెన్ జోస్ బట్లర్ (45) నిలబడ్డాడు. ఇతర బ్యాటర్ల సాయంతో స్కోరు బోర్డును 150 పరుగుల మార్కును దాటించాడు.



## ముంబైకి ఊహించని పరాజయం

-జమ్మూ కశ్మీర్‌తో తలపడ్డ ముంబై
-ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమి

ప్రతిష్టాత్మక రంజీ ట్రోఫీ 2024-25లో ముంబైకి ఊహించని పరాజయం ఎదురైంది. జమ్మూ కశ్మీర్‌తో శనివారం ముగిసిన మ్యాచ్‌లో ముంబై 5 వికెట్ల తేడాతో ఓటమిపాలైంది. ఈ సీజన్‌లో ముంబైకి ఇది రెండో పరాజయం. వరుస విజయాలతో జోరు మీదున్న ముంబైకి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ రీఎంట్రీ నష్టం చేసింది. అతనితో పాటు స్టార్ ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా బరిలోకి దిగడంతో ఫామ్‌లో ఉన్న 17 ఏళ్ల దేశవాళీ క్రికెటర్ ఆయుష్‌ను పక్కనపెట్టారు. ఈ మ్యాచ్‌లో రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్ దారుణంగా విఫలమయ్యారు. 205 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన జమ్మూ కశ్మీర్ 49 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి గెలుపొందింది.' అంతకుముందు 274/7 ఓవర్‌నైట్ స్కోర్‌తో మూడో రోజు ఆటను కొనసాగించిన ముంబై 290 పరుగులకు ఆలౌటైంది. శార్దూల్ ఠాకూర్(135 బంతుల్లో 18 ఫోర్లతో 119) సెంచరీతో రాణించగా.. తనూష్ కోటియన్(136 బంతుల్లో 6 ఫోర్లతో 62) హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. కానీ జమ్మూ కశ్మీర్ బ్యాటర్లు సమష్టిగా రాణించి సంచలన విజయాన్ని అందుకున్నారు. ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ముంబై 120 పరుగులకే కుప్పకూలింది. అనంతరం జమ్మూ కశ్మీర్ 206 పరుగులు చేసి 86 పరుగుల భారీ ఆధిక్యాన్ని సొంతం చేసుకుంది. ఈ ఆధిక్యం ఆ జట్టుకు కలిసొచ్చింది. గ్రూప్‌లో ఇప్పటి వరకు 6 మ్యాచ్‌లు ఆడిన ముంబై 3 మ్యాచ్‌లు గెలిచి మరో రెండింటిలో ఓటమిపాలైంది. ఓ మ్యాచ్ డ్రా అయ్యింది. ఈ గ్రూప్‌లో జమ్మూ కశ్మీర్ అగ్రస్థానంలో కొనసాగుతోంది.



## ఐసీసి 2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్ ప్రకటన

-11 మంది ఆటగాళ్లతో జట్టు జాబితా విడుదల
-సారథిగా రోహిత్ శర్మ ఎంపిక




2024 టీ20 టీమ్ ఆఫ్ ది ఇయర్?ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ శనివారం ప్రకటించింది. గతేడాది టీ20 ఫార్మాట్?లో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన 11 మంది ఆటగాళ్లతో జట్టును విడుదల చేసింది. ఈ జట్టుకు వరల్డ్?కప్ విన్నింగ్ కెప్టెన్ రోహిత్ శర్మనే సారథిగా ఎంపికయ్యాడు. రోహిత్ సహా ఈ జట్టులో నలుగురు టీమ్ఇండియా ప్లేయర్లకు చోటు దక్కింది. హార్దిక్ పాండ్య, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్? ఉన్నారు. అయితే ఈ జట్టులో అత్యధికంగా భారత్ నుంచి నలుగురు ఆటగాళ్లు ఉండడం విశేషం. మిగతా ఏ జట్టు నుంచి కూడా ఇద్దరు ఈ జట్టులో చోటు దక్కించుకోలేదు. ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, పాకిస్థాన్, వెస్టిండీస్, జింబాబ్వే, శ్రీలంక, అఫ్గానిస్థాన్? దేశాల నుంచి ఒక్కొక్కరు ఎంపికయ్యారు. గతేడాది పొట్టి ఫార్మాట్? క్రికెట్?లో రోహిత్ శర్మ అత్యుత్తమంగా రాణించాడు. 11 మ్యాచ్?ల్లో 378 పరుగులు చేశాడు. అందులో ఓ సెంచరీ ఉంది. ఇక టీ20 వరల్డ్?కప్?లోనూ హిట్?మ్యాన్ అద్భుతంగా ఆడాడు. సూపర్ 8లో ఆస్ట్రేలియాపై 92 పరుగులతో రఫ్ఫాడించాడు. అలాగే టీమ్ఇండియా విశ్వవిజేతగా నిలవడంలోనూ కీలక పాత్ర పోషించాడు.

**జట్టు :**

రోహిత్ శర్మ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, ఫిల్ సాల్ట్, బాబర్ అజామ్, నికోలస్ పూరన్, సికిందర్ రజా, హార్దిక్ పాండ్య, రషీద్ ఖాన్, వానిందు హసరంగ, జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్